స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 225 • హైదరాబాద్ గురువారం 30-8-62 • 4 పేజీలు 7 నయాపైసలు

File Copy
Dept. of Information and Public Relation, Hyd. A. P.
10387

### అల్జీర్స్‌లోను ఇతరత్రా భారీ ఎత్తున కాల్పులు

అల్జీర్స్, ఆగస్టు 29: అల్జీర్స్‌లోని ఒక సమ్మర్దంగల వీధులలో నేడు భారీయెత్తున కాల్పులు జరిగాయనీ ఖాళాసుంది చనిపోయారని తెలియ వచ్చింది. అల్జీరియా భిన్న వర్గాలు రెండూ కూడా అనేక ప్రాంతములతో ఘర్షణలకు దిగాయి. కాస్బాలోపలిమండి 45 నిమిషాలసేపు టామీ తుపాకి కాల్పులు వినిపిస్తూనే ఉన్నాయి. బరోపాల రహస్య పైనికసంస్థ కేంద్రంగాఉన్న కార్మిక కేంద్రం కాకెలోర్‌లో కూడా కాల్పులు జరిగాయట.

### ఇరుపురు ఘానా మంత్రుల నిర్బంధం

అక్రా, ఆగస్టు 29: ఘానా విదేశాంగ మంత్రి అర్థాఅకెజీ, సమాచార మంత్రి టాలియా అదమాఫియోలను నిర్బంధించాల్సిందిగా అధ్యక్షుడు న్క్రుమేన్ ప్రభుత్వం నేడు ఉత్తరువు లిచ్చాడు. రాజ్యాంగ ప్రకారము ఈ ఇరువురి నియామకాల్ని ఘానా అధ్యక్షుడు రద్దుపరిచాడు. ఇందుకు కారణాలు తెలుపబడలేదు. సోమవారంనాడు ఘానా అధ్యక్షుడు సమాచారశాఖ మంత్రివద్దగల కొన్ని అధికారాలను తనకు తానుగైగాని మరో డిప్యూటీమంత్రికి మిగిలిన అధికారాలను ఇచ్చి ఉన్నాడు.

# వ్యవసాయరంగం జయాపజయాలు

## జాతి అభ్యుదయానికిగాని పతనానికిగాని మూలమని కేంద్ర మంత్రి శ్రీ పాటిల్

న్యూఢిల్లీ, ఆగస్టు 29

కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ యస్.కె. పాటిల్ నేడిక్కడ జరిగిన భారతీయ వ్యవసాయ పరిశోధనామండలి పాలక సంస్థ సమావేశంలో ప్రసంగిస్తూ భారత జాతి అభ్యుదయంగాని పతనంగాని వ్యవసాయరంగంలో జయాప జయాలపై ఆధారపడి ఉంటాయని అన్నారు.

సమావేశమైన రాష్ట్ర వ్యవసాయ మంత్రులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తృతీయ పంచవర్ష ప్రణాళిక విజయం వ్యవసాయములో సమతుల్యతను పూర్తిగా సాధించడంమీద ఆధారపడి ఉంటుందని, ఆహారధాన్యాలు ఇతరవంటలకు నిర్ణయించిన లక్ష్యాలను అందుకోడానికి అవిశ్రాంతంగా త్వరితంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత ప్రణాళిక రెండవసంవత్సరములో పెద్ద వ్యవసాయ పథకాలలో ఆశించిన అభివృద్ధి కేవలమంతటా తీవ్రముగా అమలుజరపడం ప్రారంభమయింది మళ్ళీ మళ్ళీ కేంద్రంతో సంప్రదించవలసిన అవసరంలేకుండా ఆమోదించబడిన ప్రాజెక్టులను రాష్ట్రప్రభుత్వాలు ఎలాయెత్తిన అమలుజరుపగలంతులై విధానాలను వరసవరసడం జరిగిందని అయన పేర్కొన్నారు.

### జాతీయాదాయంలో సగభాగం వ్యవసాయానిదే

జాతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం వహిస్తున్న ప్రాముఖ్యతను గురించి ప్రస్తావిస్తూ శ్రీ పాటిల్ వ్యవసాయం అన్న పరిభాషలకు మూల పరిశ్రమలని యితర రంగాలలో పురోగతి దీనిమీదనే ఆధారపడి ఉన్నదనీ, జాతీయాదాయంలో సగానికి పైచిలుకు మన విదేశీ ద్రవ్యం లాభంలో మూడింట రెండు వంతులు వ్యవసాయముద్వారానే లభిస్తున్నాయన్నది తెలిపారు. విదేశ మారకద్రవ్య సముపార్జనలో పరిశ్రమలున్నీ కలిసిన దానికంటె వ్యవసాయ రంగం హెచ్చుగా సహాయపడుతున్నదనీ అది గర్వించదగిన విషయమనీ అయన తెలిపారు.

వ్యవసాయోత్పత్తులు పెంపుదలలో భారతీయ రైతులు అతిప్రముఖపాత్ర వహిస్తున్నారనీ, రైతులుదాదాపుంచి వారు, పైపెచ్చు నిస్వార్థజాతీయభావంతోనికనకటుంటానికి సహాయపడగలిగారనీ దేశానికి సహాయపడుతున్నారనీ, 6 కోట్ల వ్యవసాయ కుటుంబాలు సత్కృషి చేస్తున్నందున సత్ఫలితాలు రావన్న భయం అవసరం లేదన్నారు.

### ధరల పెరుగుదల సహజం

ధరల స్థాయిని గురించి ప్రస్తావిస్తూ శ్రీ పాటిల్ మంట కాలాలను అతిధరలతో ఎగుడు దిగుడులున్నంత మాత్రాన భయపడ వలసరాదు లేదనీ, సగటుకాలంలో పాడకంచాల్లు పడ్డ పరుగులుతోపాటు తహతహ లాడడంవల్ల కొన్ని రకాల ఆహారధాన్యాల ధరలు హెచ్చుగా వుండడం సహజమన్నారు. సగటుకాలంలో వున్న 80 శాతం పాడకం కాలకోసం వ్యవసాయ విధానం పూర్తిగా మార్చడం సాధ్యం కాదని కూడ చెప్పారు. వాణిజ్య పంటల విషయం ప్రస్తావించి ఆవసరాల పంటక్రిందటి పంటకాలంలో అత్యధికంగా వుత్పత్తి అయినదనీ, 62.69 లక్షల టన్నుల ఆవసరాల ఉత్పత్తి అయినదనీ, 17 లక్షల టన్నుల గోధుమ కూడ వుత్పత్తి అయినదనీ అందువల్ల ముడిసరుకుధరతగ్గినదనీ, అయనఅన్నారు.

పప్పుధాన్యాలు, నూనె గింజల విషయము తెలుపుతూ ఉత్పత్తిలోని ఎగుడు దిగుడులు ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నాయనీ, కృతీయ ప్రణాళికాకాలంలో పప్పుధాన్యాల ఉత్పత్తి 80 శాతము, నూనెగింజల వుత్పత్తి 50 శాతం పెంచవలసి వున్నదనీ, వర్షాధారపు పంటలు కాబట్టి వర్షాభావమిద హెచ్చుతగ్గులు కలవనీ చెప్పారు. అంత నూత్రాన అని మెట్ట పంటలనీ, పాడు నీటి పారుదల్లు అవసరం లేదనుకోకూడదనీ, కొత్తప్రాజెక్టుల క్రింద ఆ పంటల సాగునీటి సౌకర్యం కలిగించడానికి కేంద్ర సహకార మంత్రిత్వశాఖ కోరింది.

### కాశ్మీర్ సమస్య పరిష్కారానికి నెహ్రూ అడ్డున్నారట

#### పాక్ అడ్మిరల్ నిమిట్జు వింత ధోరణి

రావల్పిండి, ఆగస్టు 29

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ప్రధాని శ్రీ నెహ్రూ గొప్ప అడ్డంకుగా నున్నాడని అడ్మిరల్ డబ్ల్యు. కె. నిమిట్జు ఒక ఇంటర్వ్యూలో ఆరోపించినట్లు నిన్న సివిల్ మిలిటరి గజెట్ ప్రచురించాడు.

నెహ్రూ బ్రతికున్నంతకాలం కాశ్మీర్ విషయంలో భారత, పాకిస్తాన్ వివాదం పరిష్కారం కాదని ఆయన చెప్పాడట.

రెండు దేశాల మధ్య ఒక్కొక్క ప్రముఖ వ్యక్తి సముచిత వాతావరణంలో సమావేశమైన తర్వాత గాని చర్చల ద్వారా సమస్యా పరిష్కారం సాధ్యపడదని, పాకిస్తాన్ చర్చలకు సదా సిద్ధంగా వే వుందని, ప్రజాభిప్రాయ సేకరణకు అర్హత్యాన్ని సమితి చరణులను గూడ అంగీకరించుటకు సిద్ధంగా వుందనీ ఆయన చెప్పాడట.

### తూర్పుపాకిస్తాన్ వరదలకు 14 గురి బలి

#### 1000కి పైగా పశు నష్టం

ఢాకా, ఆగస్టు 29

తూర్పు పాకిస్తాన్ వరదల వల్ల యీ మధ్య 1000 పశువులకు పైగా నీట కొట్టుకు పోయాయి. 14 గురు వ్యక్తులు గూడ నీట మునిగి అసువులు బాశారు.

అధికార వర్గాల ప్రకారం బోగ్రా జిల్లాలో 1000 [illegible] పశువులు, పూర్ జిల్లాలో 100 [illegible] పశువులు గురయ్యాయని తెలిసింది. గోలందు, పుందర్ జిల్లాలలో 90 శాతానికి పైగా నివాస గృహాలు నీట మునిగాయనీ అధికారవర్గాలంటాయి.

35 లక్షల మంది నిరాశ్రయులైన మైమెన్ సింగ్ జిల్లాలో యింకా వరదల తీవ్రత తగ్గలేదట.

నీలంబాబాద్ ఐసోలేషన్ ఆసుపత్రిపక్క హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ వారు కట్టించిన రు. 800 వ్యయముతో నిర్మించిన సమూహ చవుక ఇంటిని 28 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి, మున్సిపాల్టీ మంత్రి శ్రీ అలంపాటి వెంకట్రామయ్య పంచిపెట్టారు.

# రాష్ట్రప్లానింగ్ బోర్డు ఏర్పాటు సమస్య

## ఇంకా ప్రభుత్వం ఎట్టి నిర్ణయానికీ రాలేదని మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి

హైదరాబాదు, ఆగస్టు 29

[illegible] రాష్ట్రప్లానింగ్ బోర్డు ప్రస్తుతము ఆలోచించదగుతున్నదనీ ఈ రాష్ట్రప్లానింగ్ బోర్డు ప్లానింగు కమిషన్ వారి విధేయేట్లు యిక ప్రభుత్వ పైనందిన కార్యక్రమము దెబ్బతినగలదని తాను భావిస్తున్నానని డా॥ చెన్నారెడ్డి తెలిపారు. వివిధాభివృద్ధి పథకాల్ని పరిశీలించి ప్రభుత్వానికి సలహాలిచ్చేందుకు నిపుణుల సంఘము ఒకటి ఉండాలనుకున్నట్లు తాను భావిస్తున్నానన్నారు. ప్రస్తుతము రాష్ట్ర ప్లానింగు సలహా సంఘముకాబోలు లాంఛనప్రాయముగా సంప్రదింపుల సంఘము కూడ పనిచేస్తున్నది.

జిల్లా పరిషత్తులు, సంచాయత్ సమితులలో ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సిలు [illegible] ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లుకూడా డా॥ చెన్నారెడ్డి తెలిపారు. ప్రస్తుతము కాలమంటే ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సిలు రాష్ట్రంలోని సంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులలో అధ్యక్ష ఉపాధ్యక్ష హోదాల్లో ఉంటున్నారు.

కాలపరిమితులకు సంచాయత్ రాజ్యాల వ్యవస్థల్లో అధికార పదవులుండరాదుగాని ఓటింగ్ హక్కు ఉండవచ్చునని తాను భావిస్తున్నట్లుకూడా శ్రీ చెన్నారెడ్డి చెప్పదించారు.

ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులుండున్న సమితులు - పరిషత్తుల సరళ ఇప్పుడు యీ విషయానికేమీ లేదు. ప్రభుత్వము ఒక నిర్ణయానికివచ్చిన తర్వాత అందుకనుగుణంగా చట్టాన్ని సవరించుకోవచ్చు. 1964 ఆగస్టు వరకు ప్రస్తుత కార్యకర్తలే సమితులు పరిషత్తుల్లో పదవులందుంటూవుంటారని కూడా ఆయన వివరించారు.

నిర్పూరు ప్రతిష్టంభన:

# ప్రభుత్వకృషికీ, ట్రిబ్యునల్ విచారణకూ సంబంధం లేదు

## రాష్ట్ర ప్రభుత్వ వివరణ ప్రకటన: నిర్పూరులో రౌడీ శక్తులు విజృంభిస్తున్నట్లు ప్రధానకార్యదర్శికి అధికారిబృందం నివేదన

హైదరాబాదు, ఆగస్టు 29

నిర్పూరు పరిశ్రమల కార్మిక అశాంతిని పరిష్కరించడానికి ప్రభుత్వం పూనుకొని ఆగస్టు 16న జరిపిన త్రైపాక్షిక చర్చలకు ట్రిబ్యునల్‌కు నివేదించబడిఉన్న వివాదాలకూ ఏమీ సంబంధం లేదని ప్రభుత్వం నేడొక స్పష్టీకరణ ప్రకటన చేసింది.

రాష్ట్రప్రభుత్వ సమాచారశాఖ విడుదలచేసిన ఒక అధికార పత్రంలో ట్రిబ్యునల్‌కు పంపిన వివాదాలుగా యీదిగువ రెండు అంశాలు పేర్కొనబడ్డాయి.

(1) కార్మికులందరూ ఇంటి అద్దె అలౌన్సు పెంచాలన్న కోరిక న్యాయమైనదేనా? అయితే ఎంతవరకు పెంచాలి? (2) 1959 తర్వాతచేసిన వర్గీకరణ కూడా సవ్యమైనదే అయితే ఖాళీలు ఏ ప్రాతిపదికన నియామకాలు చేయాలి? నిర్పూరు పరిశ్రమలకు పెంచిన 20శాతం పొంకేజీ కార్మికులు నేడు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయిని కలసి నివేదించారు. కార్మికులు కాక ఉభయ పరిశ్రమల్లో ఇతర నిర్బంధి 500 మంది ఉన్నారు.

కార్మికుల్ని నిర్బంధించి యీ ఉద్యోగస్థులు ఇళ్ళకు పనిమనుష్యుల్ని రానియడంలేదు. పాలు కాళ్ళకు పాలు పోయనియడంలేదు. రక్షణ కల్పించాల్సిందిగా తాము కోరగా నిరసనకారులు కార్మికుల తమూళ్లకు ఎట్టి సంబంధమూ లేదనికూడా ఈ నిర్బంధి ప్రతినిధివర్గం శ్రీ పాయిని వివరించారు.

### నిర్పూరులో అశాంతి వాతావరణం

నిర్పూర్-కాగజ్‌నగర్‌లలో కార్మిక యూనియన్లు తమ డిమాండ్ల విషయమై కాపిస్తున్న ఉద్యమము సంబంధముగా శాంతిభద్రతలు క్షీణతకు కారణమవుతుందనీ, కాగా పత్తర్ము నిర్బంధించిరక అ కాల్పులు జేయాల్సిందనీ నిర్పూరు పరిశ్రమలకు పెంచిన 20శాతం పొంకేజీ కార్మికులు నేడు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయిని కలసి నివేదించారు. కార్మికులు కాక ఉభయ పరిశ్రమల్లో ఇతర నిర్బంధి 500 మంది ఉన్నారు.

కార్మికుల్ని నిర్బంధించి యీ ఉద్యోగస్థులు ఇళ్ళకు పనిమనుష్యుల్ని రానియడంలేదు. పాలు కాళ్ళకు పాలు పోయనియడంలేదు. రక్షణ కల్పించాల్సిందిగా తాము కోరగా నిరసనకారులు కార్మికుల తమూళ్లకు ఎట్టి సంబంధమూ లేదనికూడా ఈ నిర్బంధి ప్రతినిధివర్గం శ్రీ పాయిని వివరించారు.

### అవినీతి నిర్మూలన సలహాసంఘం

#### కేంద్ర ప్రభుత్వోద్యోగులకే పరిమితమై యుంటుందట

న్యూఢిల్లీ, ఆగస్టు 29

అవినీతి నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలను సూచించేందుకై ప్రభుత్వం యేర్పాటుచేయ నుద్దేశించిన కమిటీ కేంద్ర ప్రభుత్వోద్యోగులకే పరిమితమై ఉంటుందని కేంద్రీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదుర్ శాస్త్రి నేడు లోకసభలో తెలిపారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల విషయమై తీసుకోవాల్సిన చర్యలను గూర్చి నిర్ణయంగైనా కార్యాచరణకు పంపడంలో కాటి ఉద్యోగులకు గూడ పర్తిపచేయుటలో యిబ్బందియుండదని శ్రీ మధుర్ తదితరులడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిచ్చారు.

కమిటీ సభ్యులనేర్పరుచ కొన్నిరోజులలో శ్రీలాల్ బహదుర్ శాస్త్రి ప్రకటిస్తారట. ఒకవేళాశ్యాంగ నిర్దేశకులు తొలుత అందజేయాలని, కారణకారణ ప్రాతిపదికగై తగుచర్య తీసుకోవలదుకు మా శ్రమ లు చేయాల్సిందిగా కమిటీ కోరబడుతుందట.

### నిజామాబాద్ స్టేషన్‌లో మంచినీటి సౌకర్యం

#### మున్సిపాల్టీతో సెంట్రల్ రైల్వే అధికారుల సంప్రదింపులు

హైదరాబాదు, ఆగస్టు 29

నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకులకు మంచినీటి కొరతను తీర్చేందుకు సెంట్రల్ రైల్వే తగినంత యేర్పాట్లు చేస్తున్నట్లు తిరువళ్ళూరు పరిశీలించి తెలిపారు.

ప్రయాణీకులకు సంచాయత్ రాజ్యాల వ్యవస్థల్లో అధికార పదవులుండరాదుగాని ఓటింగ్ హక్కు ఉండవచ్చునని తాను భావిస్తున్నట్లుకూడా శ్రీ చెన్నారెడ్డి చెప్పదించారు.

ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులుండున్న సమితులు - పరిషత్తుల సరళ ఇప్పుడు యీ విషయానికేమీ లేదు. ప్రభుత్వము ఒక నిర్ణయానికివచ్చిన తర్వాత అందుకనుగుణంగా చట్టాన్ని సవరించుకోవచ్చు. 1964 ఆగస్టు వరకు ప్రస్తుత కార్యకర్తలే సమితులు పరిషత్తుల్లో పదవులందుంటూవుంటారని కూడా ఆయన వివరించారు.

# పాలెం గ్రామంలో కాలేజికై పూనిక

## ఒక సాంఘిక కార్యకర్తచే 16 ఎకరాలభూమి, 5 వేలు విరాళం; ఐక్యసేకరణకు నిర్ణయం

మహబూబ్‌నగర్, ఆగస్టు 29

మహబూబ్‌నగర్ జిల్లా కాగర్ కర్నూల్ తాలూకాలోని పాలెం గ్రామస్థులు ఆగస్టు 26 వ సమావేశమై తమ గ్రామంలో కళాశాల స్థాపనకు కృషిచేయ పూనారు. అక్కడ రూపాయలు ఇందుకై సేకరించడానికికూడా వారు నిర్ణయించారు.

పాలెం గ్రామంలోని పాఠశాల కార్యకర్త శ్రీ సుబ్రహ్మణ్యం తన సొంత 26 ఎకరాలలో 16 ఎకరాల భూమిని కేవలం రూపాయల్ వగలకు కళాశాల కోసం విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఉదారంగా విరాళాలిచ్చి శరవేగాన్ని పూర్తి చేయగలదని ఆయన గ్రామస్థులనుద్బోధించారు.

వెంటనే గ్రామస్థులంతా తామిచ్చ దలిచిన విరాళాలను ప్రకటించగా అనిచా చా పు అక్క రూపాయలకరకూ చెక్కులు వచ్చాయి.

### భారత గస్తీదళంపై చైనీయుల కాల్పులు

#### ఈసంవత్సరం మేనుండి యింతవరకు రెండుపర్యాయాలు జరిగినట్లు మీనన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 29

ఈ సంవత్సరం మేనుండి యింతవరకు భారత-చైనా సరిహద్దుపై రెండు సంఘటనలు జరిగాయనీ, చైనీయులు భారతసైనికులపై కాల్పులు జరపగా వారు స్వీయ రక్షణార్థం తిరిగి కాల్పులుజరిపారనీ రక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణమేనన్ నేడు లోకసభలో తెలిపారు.

శ్రీ డి.ఎన్. తివారీప్రశ్నకు శ్రీ మేనన్ లిఖితపూర్వక సమాధానమిస్తూ జూలై 21వ దాంక్ దెగోర్లి ప్రాంతంలో చైనీయులు భారతగస్తీదళంపై కాల్పులుజరుపగా మొదట యేమీతర్య తీసుకోలేదనీ, కానిచైనీయులు కాల్పులను అవకాశంగా భారతసైనికులు జవాబు చెప్పాల్సి వచ్చిందనీ మేనన్ అన్నారు.

ఆగస్టు 14వ తారీఖు సంఘటన జరిగింది. పాంగాంగ్ సరస్సు ప్రాంతంలోని యుశాంగ్‌పై చైనీయులు కాల్పులు జరిపితే భారత సైనికులు స్వీయరక్షణార్థం కాల్పులు జరిపారు. అని మేనన్ తెలిపారు. చైనీయులు యీ ప్రాంతంలో దాదాపు 10 శాతం మేర్పాటు, తేళారని గూడ యీసందర్భంలో మేనన్ తెలిపారు.

### సమగ్ర దండకారణ్య పథకం

#### తొలిదశ కార్యక్రమాలపై 17.10 కోట్ల రూపాయిలు

న్యూఢిల్లీ, ఆగస్టు 29

దండకారణ్య పథకంలో తొలిదశ కార్యక్రమాల ఖర్చుకు భారత ప్రభుత్వము మొత్తం రు. 17.70 కోట్లు రూపాయిలు కేటాయించింది. 1962 మే నెలాఖరుకు ఖర్చుపెట్టిన సొమ్ము మొత్తం రు. 12.81 కోట్లు. 1962-63 లో అదనపు రూపాయిలు రు. 5.05 కోట్లు.

రాష్ట్రప్రభుత్వం శ్రీ పి. ఎస్. కోట్నియా అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ కేంద్ర, నిర్మాణ, గృహనిర్మాణ, పర్యావరణ శాఖా మంత్రి, శ్రీ మెహర్ చంద్ ఖన్నా పై విషయం తెలియచేశారు.

దండకారణ్య అభివృద్ధి ఒక సమగ్ర పథకాన్ని రూపొందించవలసిందని దండకారణ్య అభివృద్ధి సంస్థకు కోరడమయిందనీ, ఆ సంస్థ అందుకు జాతీయ అభివృద్ధిశాఖ పరిశీలనకు సమర్పించిన ప్రణాళికను అభివృద్ధి చేయాల్సి వుందనీ మరికూడా శ్రీ ఖన్నా చెప్పారు.

ఆ సమస్యపై అడిగిన మరొకప్రశ్నకు సమాధానం తెలుపుతూ, దండకారణ్య పథకానికి ఒరిస్సా ప్రభుత్వం 91,778 ఎకరాలు, మధ్యప్రదేశ్ ప్రభుత్వము 68,849 ఎకరాలూ కేటాయించిందనీ, అందులో పాసుకు అయినదేనిక భూములలో ఒరిస్సాలో 17,816 ఎకరాలూ, మధ్యప్రదేశ్‌లో 18,697 ఎకరాలూ గిరిజనులకు కేటాయించబడిందని కూడా శ్రీ మెహర్ చంద్ ఖన్నా తెలియచేశారు.

# నవంబరు 1 నాటికి అణ్వాస్త్ర నిషేధ ఒప్పందం

## భూగర్భ ప్రయోగాలపట్ల ఏకాభిప్రాయానికి రావడంతోపరిమితఒప్పందానికి రష్యాప్రతిపాదన

జెనీవా, ఆగస్టు 29

వాతావరణంలోను అంతరిక్షంలోను జరిపే అణ్వాస్త్రప్రయోగాలను గురించిన పరిమిత నిషేధ ఒప్పందంతోపాటు భూగర్భ ప్రయోగాలకు చెందిన ఒక శాశ్వతమైన ఏకాభిప్రాయం కుదుర్చుకోడం సాధ్యమని నేడు రష్యా ప్రతిపాదిస్తూ అణ్వాస్త్రప్రయోగాల నిషేధానికి నవంబరు 1వ తేదీ గడువుగా ఉంచుకోవాలనికోరింది.

రష్యా ప్రతినిధి జులియాట్సోవ్ పాశ్చాత్యదేశాలు అమెరికా-బ్రిటనులు ప్రతిపాదించిన సమగ్రప్రయోగ నిషేధ ఒప్పంద ప్రతిపాదనను తేలిపోగా భూగర్భ ప్రయోగాలు మినహా మిగిలిన ప్రయోగాల నిషేధపు పరిమిత ఒప్పందము ప్రతిపాదనను తోసిపేశాడు.

భూగర్భప్రయోగాల విషయంలో శాశ్వతమైన ఏకాభిప్రాయం కుదుర్చుకోవాలన్న తన ప్రతిపాదనకు చెందిన వివరాలేమీ జులియాట్సోవ్ వెల్లడించలేదు.

అసలు అన్ని అణ్వాస్త్ర ప్రయోగాల నిషేధానికి రష్యా అమెరికా-బ్రిటన్‌లకు విజ్ఞప్తి చేస్తున్నదనీ యీ సమస్య పరిష్కారానికై యీ తెనీవా సమావేశాలలో పద్నాలుగు దేశాల ప్రతిపాదనను రష్యా నిర్మాణాత్మక స్ఫూర్తితో పరిశీలించగలదని జులియాట్సోవ్ అన్నాడు.

అణ్వాస్త్ర ప్రయోగాల నిషేధానికి గడువు తేదీని కుదుర్చుకోవాలన్న మెచ్చులో ఆభిప్రాయాన్ని తెలుపుతూ అలవుకుగా నవంబరు 1వ తేదీని సూచించాడు. మొదట తాను ఆవసరి 1వ తేదీ సూచించాలనని ప్రతిపాదించిన ప్రతినిధులు ఆ తేదీని ప్రస్తావించి 1గా పేర్కొన్నారనికూడా తమ రష్యా ప్రతినిధి అన్నాడు

# నాగార్జునసాగర్ ప్రాంతంలో 3 న్నర లక్షల ఎకరాల్లో ప్రత్తి

## సహకార మార్కెటింగ్, ప్రాసెసింగ్ సౌకర్యాల కల్పనకు కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 29

నదిలోయ ప్రాజెక్టుల క్రింద ప్రత్తి పండించే కొత్త ప్రాంతాలలో సహకార మార్కెటింగు, ప్రాసెసింగు సౌకర్యాలు కల్పించవలసినదిగా కేంద్ర సహకారి శాఖ సంచాయతీ రాజ్య సహకార మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. నదిలోయ ప్రాజెక్టుల క్రింద 21.80 లక్షల ఎకరాల భూమి ప్రత్తి పండించుకోగలదనీ, అందులో 7.3 లక్షల ఎకరాలు సంగాబులోనూ, 3.5 లక్షల ఎకరాలు నాగార్జున సాగర్ ప్రాంతంలోనూ, మిగిలిన భూమి రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, మద్రాసులలోనూ కొత్తగా సాగులోకి రాగలదని భారత కేంద్ర ప్రత్తి సంఘం కార్యదర్శి ప్రత్యేక ఉపసంఘం తెలియచేసింది. ఆ ప్రాంతాలలో పై సౌకర్యాలు సహకార పద్ధతిలో కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది.

1961-62 లో 46.30 లక్షల టన్నుల ప్రత్తి ఉత్పత్తి కాగలదని అంచనా. కృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం 79 లక్షల టన్నులు. ప్రత్తిఉత్పత్తి కార్యక్రమాన్ని తీవ్రతరం చేయడానికి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ అనేక సూచనలు చేసింది. రాష్ట్ర సహకార శాఖలు ఆ ప్రాంతాల సమాచారం వ్యవసాయ శాఖల నుంచి సేకరించి సహకార మార్కెటింగు సంస్థలను, ప్రత్తి ప్రాసెసింగు సంస్థలను నెలకొల్పడానికి సత్వర చర్యలు తీసుకోవాలని కేంద్ర సహకారి సహకార మంత్రిత్వశాఖ కోరింది.

### రెండంతస్థుల భవన మంత ఎత్తయిన సూక్ష్మదర్శిని

మాస్కో, ఆగస్టు 29

సాధారణ వాతావరణ పరిస్థితులలో జీవకణాల ప్రక్రియలను గమనించగలిగిన ఎలక్ట్రానిక్ "కన్ను" తో కూడిన ఒక సైంటిఫిక్ సూక్ష్మదర్శిని సోవియట్ దేశంలో తయారుచేయబడింది. దాన్ని కొత్త సైంటిఫిక్ అనే సోవియట్ శాస్త్రవేత్త 15 సంవత్సరాలు కృషిచేసి దీనిని తయారు చేశాడు. ఇది రెండంతస్థుల భవనమంత ఎత్తు వుంటుంది.

సూక్ష్మక్రిములను పూర్తిగా అంటే బాగా నిర్మాణ స్వరూపాన్ని విడగొట్టకుండానే, యీ పరికరం సాయంతో పరిశీలించవచ్చును. మామూలు ఎలక్ట్రాన్ మైక్రోస్కోపులతో యిలా పరిశీలించడం సాధ్యం కాదు.

మైక్రో డిస్ట్రక్షన్ అనే పద్ధతిలో యీ సూక్ష్మదర్శిని సాయంతో నలుచుకోవచ్చు, అణువులను 15-20 రెట్లు పెద్దవిగా చూడగలగడమే కాకుండా, నలుచుకోగల మోతిక్యూల్స్, అణువుల స్థితిని కూడా పరిశీలించవచ్చును. అంటే వీటి అణువులూ, పరమాణువులూ కొన్ని నిర్మాణాలుగా ఏర్పడ కాయోగాదిసాయంతో చూడవచ్చును.

# జాతీయ గ్రంథమండలి పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 29

కేంద్రవిద్యామంత్రి డా. కె.ఎల్. శ్రీమాలి లోకసభలో తమకాశ ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానమిస్తూ జాతీయ గ్రంథమండలిని పునర్ వ్యవస్థీకరించాలని సంకల్పించినట్లు తెలియచేశారు. దేశ భాషలు మాధ్యమంగా ముఖ్యమైనవి.

ఈ మండలి ఆ జ్ఞాన సమకరించి అది దేశీయ రకాల పుస్తకాలను ప్రచురించాలో నిర్వచించడం, జాతీయ గ్రంథ మండలి వ్యవహారాలను అభివృద్ధి చేస్తూ నిర్వహించడానికి ఒక కార్యవర్గాన్ని ఏర్పాటుచేయడం, మండలి కార్యక్రమాలు పురోగమించేందుకు, మండలి ప్రగతిని, పరిశుద్ధతను సమీక్షించేందుకు అవకాశాలకల్పించడం వగైరా సంకల్పాలు 10 నుంచి 18 వరకు వుండి, వీటిలో మూడింట ఒక వంతు ప్రభుత్వ నియమితులు ఉండేలా నియమించడం.

## ఉపాధ్యాయులకు రైలు రాయితీలు

హైదరాబాద్, ఆగస్టు 29

విద్యా విషయకముగా చారిత్రిక, భౌగోళిక, సాంస్కృతిక ప్రాధాన్యం గల ప్రదేశాలకు వ్యక్తిగతంగా వెళ్ళే ఉపాధ్యాయులకుకూడా రైల్వేరాయితీలు (బి. ఆర్. సి. ఎ. కోచింగ్ ట్రాఫిక్ నెం. 18 లోని 401 నిబంధనకు గల 24వ అనుబంధములోని రాయితీలు) ఇవ్వాలని రైల్వేబోర్డు నిర్ణయించింది. యీ నిర్ణయాన్ని వెంటనే అమలు జరుపుతారు. ప్రాథమిక, సెకండరీ, హయ్యరు సెకండరీ, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు యీరాయితీలను మంజూరు చేస్తారు.

## కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ

కేంద్ర కార్యక్రమ సలహాసంఘం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖకు చెందిన కేంద్ర కార్యక్రమ సలహాసంఘములో క్రింద పేర్కొన్నవారు రెండు సంవత్సరాల పాటు సభ్యులుగానియమితులయ్యారు.

శ్రీమతి ఈ. లాజాల్ కౌదరి, కలకత్తా, శ్రీ పి. వి. రాజమన్నార్, ఎం. ఎల్. సి., మద్రాసు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, శ్రీ జగన్నాథ్ కౌశల్, పార్లమెంటు సభ్యుడు, చాండీగఢ్ వంజారు.

ఆకాశవాణి కార్యక్రమాలకు సంబంధించిన విధానాన్ని రూపొందించడములో యీ సంఘము స్థూలముగా కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖకు సలహాలిస్తుంది.

## పశ్చిమ ఇరియన్ వ్యవహారాల మంత్రి

డా॥ సుంకాంద్రియో

నియామకం

జకార్తా, ఆగస్టు 29

ఇండోనేషియా విదేశాంగమంత్రి డా॥ సుకాంద్రియో పశ్చిమ ఇరియన్ (పశ్చిమ న్యూగినీ) వ్యవహారాల మంత్రిగా ప్రెసిడెంటు సుకర్నో నే నియమించి ఆజ్ఞాపత్రి విదేశీయాంగ శాఖాధ్యక్షుడు జరపటంచేశారు.

పశ్చిమ ఇరియన్‌ను డచ్ ఇండోనేషియా కప్పగించుటకు అంగీకారము కుదిరినట్టి యీమధ్య జరిగిన తర్వాత డా॥ సుకాంద్రియో ఇండోనేషియా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించాడు.

## బారిల్లీజిల్లానంఘటన సందర్భముగా 32 గురి అరెస్టు

అల్వార్, ఆగస్టు 29

గత శుక్రవారము బారిల్లీజిల్లా బహేరీ తహసీల్‌లో జరిగిన మతసంబంధమైన ఘర్షణ సందర్భముగా ఇంతవరకు 32గురు అరెస్టు చేయబడినారు.

అల్వాస్టమినాడు ఒక ఊరేగింపు ఇతర మతానికి చెందినవారు నివసించు వీధిగుండా పోవుచున్నపుడు రెండు మతవర్గాలకు ఘర్షణ జరిగి కొందరు మరణించారు. మరో 19 గురు తీవ్రగాయాలకు గురయ్యారు.


## గుంటూరు మున్సిఫ్ మేజిస్ట్రేట్

శ్రీ మహమ్మద్ దౌలత్‌ఖాన్

ఇట్లు వ్రాయుచున్నారు.

నాకు కాలాశాలము నుండి డా॥ ఎస్. ఎమ్. లుఖ్మాన్‌గారితో పరిచయమున్నది మరియు నేను వారి అమూల్యమైన కంటి సలహా పాటించినందున నాకు పూర్తి తృప్తిని ఎంతోహాయిని చేకూర్చినది. నిజమైన సలహాను మంచి సూచనల నిచ్చుటలో డాక్టరుగారు ఎంతో దయార్ద్రత చూపించెదరు. వీరి ప్రయత్నములో ఎల్లప్పుడు విజయము గాంచుదురుగాకయని ఆశిస్తున్నాను.

(సం)

మహమ్మద్ దౌలత్‌ఖాన్

మున్సిఫ్ మేజిస్ట్రేట్

హైదరాబాద్ జాడిషియరీ

(అం. ప్ర)

గమనిక: ఆంధ్ర రాష్ట్రములో కంటిఎరీతలో అత్యంత నిపుణులైన డా॥ లుఖ్మాన్‌గారిని హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డులో గల జనరల్ ఆస్పత్రి యందు సా॥ 5-0 మంది 9-0 గం॥ మధ్యన సంప్రదించి లాభము పొందండి:

(ఫోన్ నెం: 5141)


శుభకృత్ సం॥ శ్రావణ బ॥ అమావాస్య ఉ 8-29 ముఖ ఉ 9-26 సా వ 6-29 మొ: 8-10 వరకు పు ఖ్య తా రి

(శాలివాహన శకము: 8-6-1884)

30-8-1962 గురువారము

"ప్రజ యేన శాన వన్నుం బ్రజ సుగతికిఁ బుచ్చు నని భరంపడి కోరం బ్రజ విడిచెద హాయం దది యజేయ మును నవ్యయం బు నగు పద మిచ్చున్."

—భారతము (శాంతి)


## గోలకొండపత్రిక

ఫోన్ నెం35280

30 ఆగస్టు 1962

గురువారము


## డాక్టర్ రఘువీర తప్పుటడుగులు

—[0]—

2

ఈ మధ్య డాక్టర్ రఘువీర ప్రభృతులు పార్లమెంటులో త్వరలో ప్రవేశపెట్టదలచిన బిల్లును ప్రతిఘటించుటకు ఢిల్లీలో ఒక ఆందోళనసభను యేర్పాటు చేసినారు. పేరుకు దీనిని అఖిల భారతసభ యని పిలిచినప్పటికిని దీనిలో అస్సాము, బెంగాల్, మద్రాసు, ఒరిస్సా, కేరళ, కర్ణాటక, ఆంధ్ర మొదలైన రాష్ట్రాలకు సరియైన ప్రతినిధులెవరును పాల్గొనినట్లు కానరాదు. అంతేకాదు; డాక్టర్ సునీతి కుమార ఛటర్జీ ప్రభృత విద్వాంసులు యీ ఆందోళన సభ ఉద్దేశ్యాలను పూర్తిగా వ్యతిరేకించుచూ యింకను అనేక సంవత్సరాలు ఆంగ్లభాషను సంపూర్ణముగా మనము ఉపయోగించుకొనవలసిన అవశ్యకతను ఉద్ఘాటించుచు సహేతుకముగ వివరించి యున్నారు. ఢిల్లీలో జరిగిన ఆందోళనసభ సంపూర్ణముగావిఫలమైనందువలననే డాక్టర్ రఘువీర యితర రాష్ట్రాల పర్యటనలు మొదలు పెట్టినారు. ఈ పర్యటనల వలన ప్రయోజనము కలుగజాలదు. ఢిల్లీలో అన్నిభాషల ప్రతినిధులైన పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. వారెవ్వరును డాక్టర్ రఘువీర ఆందోళనసభలో పాల్గొనలేదు. ఈ పరిస్థితిలో తగుదు నమ్మాయని డాక్టర్ రఘువీర వివిధ రాష్ట్రాలలో పర్యటించి సాధించగలిగినది యేమియును లేదు.

హిందీవాదుల అసహనము, తొందరపాటు, ఉలికిపాటు, సామాజ్య తత్వము మొదలైన గుణాలు అనేక సందర్భాలలో ప్రకటితమైనవి. పార్లమెంటులో హిందీవాదులు ప్రదర్శించు అసహనము అందరికీ తెలిసియేయున్నది. వివిధ దేశభాషలు మాట్లాడు పార్లమెంట్ సభ్యులకు హిందీ ప్రాంతీయుల వైఖరి వెగటు కలుగజేయుచున్నది. ఇంగ్లీషును యింకను చాలకాలము నిలిపి ఉంచుకొనవలెనను అభిప్రాయము పార్లమెంటులో అత్యధిక సంఖ్యాకులకు కలదు. శ్రీ హృదయనాథ కుంజ్రూ, శ్రీ చింతామణి దేశముఖు, శ్రీ సునీతికుమార ఛటర్జీ, శ్రీ రాజాజీ మొదలైన వారేగాక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులలో అత్యధిక సంఖ్యాకులు మన దేశములో యింకను విశ్వవిద్యాలయ స్థాయిలోను, ప్రభుత్వ వ్యవహారాలలోను మన దేశ ప్రయోజనాల దృష్ట్యా ఇంగ్లీషుభాషను ఉపయోగించుకోవలసిన అవశ్యకతను గుర్తించి యీ సత్యమును తమ ప్రసంగాలలో వ్యక్తీకరించుచున్నారు. ఈ పరిస్థితిని, యీ అవశ్యకతను గుర్తించియే ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పార్లమెంటులో యిందుకు అనుగుణమైన ప్రకటన గావించి వాస్తవిక దృక్పథముతో ఒక బిల్లును సిద్ధముచేయించి ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకముగా డాక్టర్ రఘువీర వంటి ఉద్రేకపరులు, నిగ్రహరహితులు, దురభిమాన పూరితులు, హిందీ సామ్రాజ్యవాద పూరిత మనస్తత్వము కలిగినవారు ఆందోళనను లేవదీయుటకు ప్రయత్నించినచో ఆ ఆందోళన పూర్తిగా విఫలము కాగలదు. విజ్ఞులైన వారెవ్వరును యీ ప్రయత్నాలను బలపరచుటలేదు. ఉరుదూ మాతృభాషగా కలిగిన వారికి విశేషించి డాక్టర్ రఘువీర ప్రభృతుల ఉద్దేశాలను గురించి అనేక అనుమానాలున్నవి. ఈ అనుమానాలను నివారించ గలిగిన పరిస్థితిలో డాక్టర్ రఘువీర ప్రభృతులు లేరు.

ఉత్తర ప్రదేశ్‌లో హిందీ-ఉరుదూ వివాదము అందరికి తెలిసియేయున్నది. ఉపన్యాసాల వలన, ఆందోళనల వలన ఒరికి పడునది యేమియును లేదు. దేశములో ఆంగ్లభాషను బలపరచు వారెవరును లేరని డాక్టర్ రఘువీర ఒక అసత్యమైన ప్రకటన కావించియున్నారు. పాలుగు సంవత్సరాలక్రిందట హైదరాబాదులోనే ఇంగ్లీషుభాషను బలపరచు సమ్మేళనము జరిగినది. అందులో వేనకువేలు ప్రజలు పాల్గొనియుండిరి. దేశములో హిందీ ఆందోళనను లేవదీయ గలమని డాక్టర్ రఘువీరగారు తెదరించియున్నారు. ఈ ఆందోళనలకు భయపడు వారెవరును లేరు. వీనికి జవాబుగా మరికొన్ని ఆందోళనలు బయలుదేరగలవు. అందువలన సంఘర్షణలు ఉత్పన్నముకాగలవు. ఈ సంఘర్షణల బాధ్యత అంతయు డాక్టర్ రఘువీర ప్రభృతుల మీదనే యుండగలదని వీరు గుర్తించవలసియుండును. తమను బలపరచని పత్రికల మీద యుద్ధమును ప్రకటించవలసి వచ్చునని డాక్టర్ రఘువీరగారు మరొక సూక్తి ముక్తికమును జారవిడిచినారు. ఈ యుద్ధముయొక్క స్వరూపమేమిటో మేము తెలుసుకొనగోరుచున్నాము. అభిప్రాయ భేదాలకు యింతగా ఉలికిపడు అసహనపరులు హిందీకి ఉపకారముకన్న హానినే యెక్కువగా కలగించుచున్నారను సత్యమును వీరుయీనాటికిని గ్రహించక పోవుట అత్యంత శోచనీయము.

—

### శివంపేట స్కూలులో చోరీ

సంగారెడ్డి, ఆగస్టు 29

ఈనెల 25 వ తేదీ పాయంత్రము స్థానిక (శివంపేట) స్కూలులో దొంగతనము జరిగింది. స్కూలులో ఉన్న కొన్ని సామానులు దొంగిలించబడ్డట్టు తెలుస్తున్నది. బాటిలో గడియారము, టేబులు మరియు బల్లలుకూడా చేరి ఉన్నాయని చెప్పబడుచున్నది.

# ఘాగ్రానది వరదలవల్ల యు. పి. లో 10 లక్షల మందికి నిరాశ్రయత

లక్నో, ఆగస్టు 29

ఉత్తర ప్రదేశ్ తూర్పు భాగంలో ప్రవహించు ఘాగ్రా నది వరదలవల్ల 10 లక్షల మంది నిరాశ్రయులయ్యారని యిచటికి వార్తలందాయి.

నిరాశ్రయులైన ప్రజలు నీటిపాలు కాగా మిగిలిన కొద్ది గొప్ప సామానులతో ప్రభుత్వశిబిరాలందు తలదాచుకున్నారని, ప్రజలు ప్రభుత్వ మిస్తున్న సహాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిసింది.

ఆజంగడ్ జిల్లాలో యింకా తగ్గనేలేదట. పరిస్థితి యింకా తీవ్రంగానేయుండని యిచటి కంటవ సమాచారంలోయుంది. ఆజంగడ్ జిల్లాలో దాదాపు రు. 3.5లక్షల విలువగలపంటలు నష్టమయ్యాయట. దోహారీఘాట్- మారత్‌పూర్-ఆజంగడ్‌రోడ్డు గొంతుమట్టు నీళ్ళలో నున్నట్లు గత రాత్రి వర్తమానమందింది. బాన్స్‌డిహా తహసీల్‌లో దాదాపు 2 లక్షల మంది వరదలకు గురయ్యారు.

గత 17 వ తేదీ నుండి బారాబంకీ ఘాగ్రానదుల్లోను, ఘుఘా, సుమితీ ధౌరారీ, సోటా ఉపనదుల్లోనూ విపరీతమైన వరదలు వస్తున్నవి. లఖీంగోరఖ్‌పూర్, డియోరియాల నుండి అందిన వార్తల ప్రకారం రాప్తి, ఘాగ్రాలందు వరదల ఉధృతం తగ్గిందని తెలియుచున్నది.

—

### పాకిస్తాన్‌కు అధ్యక్ష పాలనే తగునట

ప్రెసిడెంట్ అయూబ్ వెల్లడి

రావల్పిండి, ఆగస్టు 29

పాకిస్తాన్ అధ్యక్ష పాలనగల ప్రజాస్వామిక ప్రభుత్వంకన్న యితర ప్రభుత్వం పనిచేయజాలదని దేశంలోని బిల్లులు కాపిస్తున్నారని పాక్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అన్నాడు.

నిన్న మురీలో పశ్చిమ పాకిస్తాన్ మిషనర్ల రెండురోజుల అజమ్మేళనాన్ని ప్రారంభిస్తూ తాను అధికారాన్ని [illegible] శాంతంలో గంగవరపడకుండా [illegible] చేయుటకు సిద్ధమేనని అయూబ్ ఖాన్ ఉద్ఘాటించాడు.

—

### కొల్లూరు విద్యార్థులకు మధ్యాహ్న భోజనవసతి

భువనగిరి ఆర్. డి. వో. చే ప్రారంభోత్సవం

నల్లగొండ, ఆగస్టు 29

ఆలేర్ పంచాయతీ సమితికి చెందిన కొల్లూరు గ్రామపాఠశాలలో కల్పించబడ్డ మధ్యాహ్న భోజనవసతి పథకాన్నికి భువనగిరి ఆర్. డి. వో. శ్రీ వి. వెంకటరామారావు యిటీవల ప్రారంభోత్సవంచేశారు. ఈ సందర్భంలో జరిగిన సభలో సమితి ఇన్‌చార్జి ప్రెసిడెంట్ శ్రీ రామరెడ్డి ఉపన్యసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ విశ్వనాథం పెండన సమర్పణచేశారు.

రామవరంలో మిడిల్ స్కూలు యేర్పాటు

అశ్వరావుపేట పంచాయతీ సమితికి చెందిన రామవరంగ్రామంలో కొత్తగా నెలకొల్పబడ్డ మాధ్యమిక పాఠశాలకు నల్లగొండజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో ఆయన జ్యోతిని వెలిగించారు. పాఠశాల ప్రారంభోత్సవ సందర్భములో జరిగిన బహిరంగసభకు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ యం. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీ జి. ఎస్. రెడ్డి సభలో ప్రసంగిస్తూ పంచవర్ష ప్రణాళికలు జయప్రదం కావడానికి ప్రభుత్వంతో సహకరించవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తర్వాత బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ టి. వి. సుబ్బారావు సమాజాభివృద్ధి కార్యక్రమ లక్ష్యాలను వివరించారు.

—

### సంఘోన్ నగరంలో మృతుల సంఖ్య 138 కి పెరుగుదల

సియోల్, ఆగస్టు 29

దక్షిణ కొరియాలో వరదలకు గురైన సంఘోన్ లేపు పట్టణం మృతుల సంఖ్య 138 కి పెరిగింది. మరింత మంది అగుపించుటలేదు. 60 వేల మంది నివసించు సంఘోన్ నగరంలో 9,495 మంది నిరాశ్రయులయ్యారు. 2000 గృహాలు నేలమట్టమయ్యాయి.

### పాక్ విమానాలచే భారత వాయుపరిధి ఉల్లంఘన

అగర్తలా, ఆగస్టు 29

త్రిపుర దక్షిణ ప్రాంత మందలి రెండు సబ్‌డివిజనల్ కొండ్లు సాబ్‌రూం వెలోనియాసమీపాన మొన్న పాక్ విమానాలు సరిహద్దును దాటి 10 మైళ్ళ మేరకు భారత భూభాగంలోకి చొచ్చుకవచ్చాయని యిచటికి సమాచార మందింది.

పాక్ విమానాలు అంతర్ జాతీయ నదీ సరిహద్దును పలుమార్లు దాటివచ్చి సర్వే జరిపినట్లు ఆ వార్తలో తెలుపబడింది.

### అణ్వస్త్ర నిషేధానికి పాక్షిక ఒడంబడిక

పశ్చిమదేశాల ప్రతిపాదనకు రష్యా వ్యతిరేకత

జెనీవా, ఆగస్టు 29

భూగర్భ పరీక్షల నమతిందు అణ్వస్త్రనిషేధ ఒడంబడికను తాము కుదుర్చుకోజాలమని రష్యా నిన్న తెలిపింది.

మూడు దేశాలతోకూడినఅణ్వస్త్ర నిషేధన సబ్ కమిటీ సమావేశంలో సోవియట్ విదేశీయాంగ ప్రధాన ఉపమంత్రిజాసిలి కుజ్‌నెట్‌సోవ్ మాట్లాడుచు అట్టి పాక్షిక ఒడంబడికవల్ల అణ్వస్త్రపోటీ పెరుగుతుందని హెచ్చరించాడు.

రష్యా వ్యతిరేకత అంతిమమైనదికాదని బ్రిటన్ ప్రతినిధి అన్నాడు. పాక్షిక ఒడంబడికను పశ్చిమ దేశాలు నిరాయుధీకరణ స్థిపరిశీలనా సమావేశంలో మొన్న ప్రతిపాదించాయి.

—

### శ్రీ కారంచేటి విశ్వనాథంకు సన్మానం

శ్రీ పర్వతనేని వీరయ్య

[illegible] బాద్, ఆగస్టు 29

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సభ్యులు ప్రముఖ రాజకీయ నాయకులు శ్రీ పర్వతనేని వీరయ్య చౌదరి యీనెల 24 వ యిక్కడ జరిగిన ఒక సమావేశంలో శ్రీ కారంచేటి విశ్వనాథంకు యిక్కడ ఇద్దరు వస్త్రాలు బహూకరించి సత్కారం చేశారు. ఈ సందర్భంలో శ్రీ వీరయ్య చౌదరిగారి నివాసంలో జరిగిన సమావేశానికి హాజరైన ప్రముఖులలో ప్రముఖ తెలుగు రంగస్థల నటులు శ్రీ డి. వి. యల్. నరసింహారావు, శ్రీ రాపూరి రంగారావు (అకాడమీ కార్యదర్శి) మొదలైనవారు కలరు. రాజకీయ బాధితుల భూముల పంపకం విషయంలో నిస్వార్థంగా కృషిచేసిన శ్రీ కారంచేటి విశ్వనాథం సేవా నిరతిని పేర్కొని ఆయనను పలువురు వక్తలు అభినందించారు. తెలంగాణా రాజకీయ బాధితుల భూముల పంపకం సమస్యపై సమావేశంలో జరిగిన చర్చలందు తెలంగాణా రాజకీయ బాధితుల సంఘ ప్రతినిధి శ్రీ వి. శ్రీరాములు పాల్గొన్నారు.

—

### ముజహిద్‌పూర్ స్కూలుకు నూతన భవనం

హైదరాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షునిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఆగస్టు 29

హైదరాబాదు జిల్లా అభివృద్ధి కార్యక్రమం క్రింద పర్గి తాలూకా ముజహిద్‌పూర్ గ్రామంలో నూతనముగా నిర్మించబడ్డ పాఠశాలకు భవనానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. లోక్ రెడ్డి ఎం. ఎల్. సి., యీనెల 27 వ ప్రారంభోత్సవం చేశారు.

ముజహిద్‌పూర్‌లోని ప్రైమరీ స్కూలులో యీ సంవత్సరం 6 వ తరగతి ప్రారంభించి దానిని మిడిల్ స్కూలుగా మార్పు చేయటం జరిగింది. పాఠశాలకు నిర్మించబడ్డ కొత్త భవనంలో కొత్త తరగతి కూడా పుంజబడుతుంది.

ఈ పాఠశాలలో యేర్పాటు చేయబడ్డ మధ్యాహ్న భోజన వసతి కార్యక్రమాన్ని కూడ జిల్లా పరిషత్తు అధ్యక్షులు ప్రారంభించారు. ఈ పథకం క్రింద ప్రస్తుతానికి 204 మంది విద్యార్థులకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించబడుతుంది.

పాఠశాల భవన ప్రారంభోత్సవ సభకు శ్రీ రాంరెడ్డి రెడ్డి ఎం. ఎల్. ఏ., (పర్గి) అధ్యక్షత వహించారు.

## అమెరికన్ సంస్కృతికి మూలం

జీవితంలో వైవిధ్యమేనని తిరుపతిలో కాన్సర్ జనరల్ డాక్టర్ సైమన్స్ అభిభాషణ

తిరుపతి, ఆగస్టు 29

అమెరికన్ జీవితంలోని వైవిధ్యమే-రకరకాల భౌగోళికపరిస్థితులుఅక్కడ నివసించే వివిధ జాతుల ప్రజలు వారి కోరికలు ఆశయాలు, సుఖ జీవనము కోసం వారి అన్వేషణ - అమెరికన్ సంస్కృతిలోని విశేషాంశం అని మన రామునిలోని అమెరికన్ కాన్సర్ - జనరల్ డాక్టర్ జేమస్ డబ్ల్యు సైమన్స్ మొన్న ఇక్కడ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అమెరికన్ సాంస్కృతిక ఉత్సవాలను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ డా॥ టి. వి. పురుషోత్తం అధ్యక్షత వహించారు.

తమకే కాకుండా సకల ప్రజలకు సుఖ జీవనాన్ని పొందించాలనే అమెరికన్ ప్రజల ఆకాంక్షే వారి సంస్కృతిలోని ఘనతకు కారణం. వారి ఉనికి స్వాతంత్ర్యం వారికి బలాన్ని చేకూర్చుతుంది. కోటి మానవుల పట్ల అమెరికన్‌ల విశ్వాసం బలమయినది. ఇట్టి విశ్వాసంతోనే వారి సంస్కృతి తోడిందబడి ఉన్నది అన్నారు డాక్టర్ సైమన్స్.

ఈ యూనివర్సిటీలో జరిగే అమెరికన్ సాంస్కృతిక వారోత్సవం ఇండియాలో ఒక సోదర రిపబ్లిక్ సంస్కృతి పట్ల ఆసక్తి వృద్ధి చేస్తుందనే ఆశాభావం వెల్లడిస్తూ డాక్టర్ సైమన్స్ భారతీయ సంస్కృతి దృక్పథం దృష్ట్యా అమెరికన్ సంస్కృతిని పరిశీలించవలసిందని సూచించారు.

"సాంస్కృతిక భిన్నత్వంతో కూడిన వాతావరణంలో మన ఉభయదేశాలు సమైక్యత సాధించినట్టివి. ఇది గుర్తించదగిన కీర్తించదగిన వాస్తవమైనది" అన్నారాయన.

ఒక జాతి కళా సంస్కృతులకు మూలం అనేక జాతుల కళా సంస్కృతులలో ఉండి ఉంటుంది. అమెరికా ఇండియాలకు కూడా ఇది వర్తిస్తుంది అన్నారు డా॥ సైమన్స్.

అమెరికన్ కళా సంస్కృతులు పురాతన కళా సంస్కృతులకు సంబంధించినవి విశ్వ సంస్కృతిలో ఒక భాగమూ అయినప్పటికీ వీటి ప్రత్యేకతలు వీటికి ఉండనే ఉన్నవి అన్నారు.

అమెరికాలో [illegible] ప్రజల సమ్మేళన జరగడానికు [illegible] సంస్కృతి ఉద్భవించింది. వివిధ దేశాల ప్రజలు తమతమ ఆహార వ్యవహారాలతో కలకలాల ఆశయాలు కోరికలతో మానవ విషయాల అన్వేషణాసక్తితో తమకు, తమ పొరుగువారికి మానవ జీవనాన్ని సృష్టించుకోజాలనే ఆకాంక్షతోవచ్చినవారు. ఈవిధంగా ఆ ప్రజలు కొత్త మనుష్య జీవితమార్గాన్ని సృష్టించారు. అదే అమెరికా సంస్కృతి" అన్నారు.

దేశసాహిత్య కళా రంగాలతో ఈ సంస్కృతి ఉట్టి పడుతుంది అన్నారాయన.

"భగవత్సాందర్యాన్ని ఆరాధించాలనే మానవుని గట్టి ఆకాంక్ష ఆధునిక చర్చలలో కనపడుతున్నది. నిజానికి దైవారాధన అమెరికన్‌లకు ప్రేరణాత్మకంగా ఉన్నది" అన్నారు డా॥ సైమన్స్.

యువతరాన్ని ఉత్తేజితుల్ని చేసే విద్యాలయాలు చర్చిలు అమెరికన్ సంస్కృతిలో భాగమేనన్నారాయన. "ఇవి యువతరమల మనోవికాసానికి బాటలు వేసినవి. వారి ఆత్మలను పరిపక్వమొనర్చి అన్ని రంగాలలో వారి శక్తులుఉద్దీపనకు తోడ్పడినవి" అన్నారాయన. భౌతిక జీవితం కూడా సంస్కృతిలోని భాగమే అన్నారు.

.....

### ఇద్దరు పాకిస్తానీ దొంగ వ్యాపారుల అరెస్టు

అమృత్సర్, ఆగస్టు 29

పాకిస్తాన్ దొంగ వ్యాపారుల ముఠాకు చెందిన యిద్దరు వ్యక్తులు భారత సరిహద్దులోకి ప్రవేశించుటకు ప్రయత్నించగా అరెస్టు చేయబడ్డారు. అరెస్టుకుముందు దొంగ వ్యాపారుల ముఠాకు పోలీసుకు మధ్య తుపాకి కాల్పులు జరిగాయి. గత ఆదివారం ఉదయం అత్తారీ దౌకిదగ్గర అరగంట పాటు యిరువర్గాల మధ్య కాల్పులు జరిగినతర్వాత పోలీసు యిద్దరు పాకిస్తానీయులను అరెస్టు చేయగలిగింది. బిడింది.

—

### అజంపురా మిడిల్ స్కూలులో రెండవ తరగతి యేర్పాటు

హైదరాబాదు, ఆగస్టు 29

"విద్యాశాఖ డైరెక్టరు అనుమతి ప్రకారము అజంపురా నెం. 1 లోని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో 9 వ తరగతి ఉర్దూ, తెలుగు మీడియంలలో ప్రారంభము చేయబడుచున్నది. ఈ తరగతిలో చేర దలచుకున్న విద్యార్థులు తమ టి. సి. లతో సహా సెప్టెంబరు 4వ పాఠశాలకుహాజరుకావలయునని" అజంపురా మిడిల్ స్కూలు హెడ్ మాస్టర్ తెలియచేస్తున్నారు.

# కొత్త గూడెంలో నేత్ర వైద్యశాల

## అక్షి రూపాయలఖర్చుతో నెలకొల్పే సూచన

(స్వకీయ విలేఖరి)

ఖమ్మం, ఆగస్టు 29

కొత్తగూడెంలో ఒక అక్షి రూపాయలఖర్చుతో నేత్ర వైద్యశాల నొకదానిని నెలకొల్పుటకు యేర్పాటు జరుగుచున్నవి. స్థానిక ప్రముఖులు శ్రీ అర్వపల్లి నరసింహమూర్తి 80 వేల రూ॥ అనుగుణస్థలాన్ని యీ సందర్భంలో విరాళంగాయిచ్చారు. శ్రీ పాలుగంటి విశ్వయ్య రూ॥ 5 వేలు విలువచేయు నున్నమును శ్రీ కందిమళ్ళ వెంకట్రామారావు, అళ్వారావు పేటబాబు 10 రోజులపని నిర్వహించుటకులారీలుయిస్తామని వాగ్దానంచేశారు శ్రీయుతులు కె. మల్లయ్య, లాలా బిందూనవాజ్, మహబూబ్ ఖాన్, కోడండరామయ్య, జి. శాంతారావు, వి. సుబ్బారావు, వెంకటనర్సయ్య, చౌదవరపు ఆనంతయ్య, శాలం మొదలగువారు ఉదారంగా విరాళాలు యిచ్చి ఆస్పత్రి నిర్మాణానికి సహకరించగలమని హామీయిచ్చారు.

ఈ విధివేరకణకు శ్రీయుతులు వికల్ రావు, వెంకటప్పయ్య, శేషగిరిరావు, వేముల లక్ష్మీనారాయణ నాగయ్య, అనుమోల వెంకటాద్రి ప్రభృతులతో ఒక కమిటీ యేర్పాటు చేయబడినట్లు తెలుస్తున్నది.

—

### సైనిక నర్సింగ్ శాఖలో లెఫ్టినెంట్ హోదా

నియామకానికి లేడీ నర్సులనుండి దరఖాస్తులు

న్యూఢిల్లీ, ఆగస్టు 29

సైనిక నర్సింగు శాఖ (శాశ్వతికం)లో లెఫ్టినెంట్ హోదాలో నియమించేందుకు నర్సులుగా పనిచేయన్న స్త్రీల వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నాయని రక్షణ మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

అందులో యింకా వివరాలు వున్నాయి:- "పరిగణన పొందిన ఆసుపత్రిలో [illegible] పొందినట్లు దరఖాస్తుదారులు [illegible] కలిగియుండాలి. వారు అవివాహితలై యుండాలి. వివాహితులైతే విడాకులు పొంది యుండాలి. వారు భారత పౌరులై యుండాలి. వయస్సు 21-35 వత్సరముల మధ్య యుండాలి.

వారి జీతం స్కేలు రు.800-10-880 దీనికి తోడు భారత ప్రభుత్వ పౌర శాఖల ఉద్యోగులకిచ్చే కరువుభత్యం; పరిశోర భత్యంకూడా వుంటాయి. నర్సులకు అనుమతించబడే యితర భత్యాలు కూడా వుంటాయి.

మొదట్లో నియామకాలు మూడేళ్ళ కాలానికి జరుగుతాయి. ఆ తరువాత అవసరమైనంతవరకూ వారికి పొడుపరి ఉద్యోగపు కంట్రాక్టు లిస్తారు.

నిర్దిష్ట దరఖాస్తు ఫారాలను "పాయుధ దళాల సైనిక శాఖ డైరెక్టరు జనరలు, రక్షణ మంత్రిత్వశాఖ ఎఫ్ బ్లాక్, డి. హెచ్. క్యూ పి. ఓ, న్యూఢిల్లీ-11" అనే చిరునామాకు 1962 అక్టోబరు 22 వ తేదీలోగా వ్రాసి తెప్పించుకోవచ్చును. దరఖాస్తు ఫారాలకు పెట్టుకునే అర్హతలు, తనకు వైద్య పేర్కొన్న అర్హతలు గలవన్న సర్టిఫికేటును కూడా దరఖాస్తుదారు జతపరచాలి. తపాలు బిళ్ళలు అంటించని 900—4 అంగుళాల పైజు కవరుపై స్వంత చిరునామా వ్రాసి పంపాలి.

పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను పంపుటకు చేందుకు గడువు 1962 నవంబరు 5.

—

### కృశ్చేవ్‌తో యుధాంట్ చర్చలు

మాస్కో, ఆగస్టు 29

ఐక్యరాజ్యసమితి శాశ్వత ప్రధాన కార్యదర్శి యుధాంట్ నిన్న యిచట రష్యాప్రధానితో కలిసి సమితి యెదుర్కొంటున్న ముఖ్యసమస్యలను చర్చించాడని సమితి ప్రతినిధి వర్గాధికారి తెలిపాడు. నాలుగుగంటలపాటు యిరువురు సాయంకాలం చర్చలు జరిపారు.

—

### హోమియోపతి బోర్డు పరీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 29

శాస్త్రీయంగా సమోదైనవైద్యులకు జరిగే హోమియోపతి బోర్డు పరీక్షలకు దరఖాస్తులను పంపేగడువు (లేటుఫీజు రు. 1 తోను) 1962 సెప్టెంబరు 25 వ తేదీవరకు పొడిగించారు. హైదరాబాదు - 2 చార్మినారు మోతీగల్లీలోని ఆయుర్వేద, హోమియోపతి బోర్డుల రిజిస్ట్రార్ కార్యాలయం నుండి అభ్యర్థనపై నిర్దిష్ట దరఖాస్తు ఫారాల తగ్గెలాలను పొందవచ్చు.

## ధవళేశ్వరం షట్టర్ల యెత్తు

పెంచగూడదని ఆంధ్రకు సలహా: 2 గ్యాస్ టర్బైన్లకు ఒక కోటి మంజూరు

న్యూఢిల్లీ, ఆగస్టు 29

గోదావరిపై ధవళేశ్వరం దగ్గర నున్న ఆనకట్ట షట్టర్ల యెత్తును పెంచినతో ఆనకట్టకే ప్రమాద పరిస్థితి యేర్పడగలదని కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తెలిపిందని నేడు రాజ్యసభలో శ్రీమతి సీతా యుద్ధవీర్ నీటి పారుదల విద్యుచ్ఛక్తి స్టేట్ మంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ చెప్పారు.

అదే సమయాలు అడిగిన మరో ప్రశ్నకు హైదరాబాదులో విద్యుచ్ఛక్తి కొరతను తీర్చేందుకై రెండు గ్యాస్ టర్బైన్లను దిగుమతి చేసుకునే నిమిత్తం డాదాపు రు. ఒకకోటిమేరకు విదేశీ మారక ద్రవ్యం మంజూరు చేయబడిందని మంత్రి అన్నారు.

—

## ఇంగ్లీషు వ్యతిరేకోద్యమం

డా॥ రఘువీర ప్రకటనపై శ్రీరామానందతీర్థ అభిప్రాయం

హైదరాబాదు, ఆగస్టు 29

హిందీ విషయంలో ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తూ డా॥ రఘువీర చేసిన ప్రకటనకు స్వామి రామానందతీర్థ ఎం. పి. వ్యాఖ్యానిస్తూ ఇంగ్లీషుకు వ్యతిరేకంగా డా॥ ర



## హైదరాబాదు-ఎ

అగస్టు 31 శుక్రవారం

40వ.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సు ప్రభాత్, 6-35 భక్తిరంజని: 6-55 వార్యక్రమవివరణ, 7-00 తెలుగు-వా, 7-15 గాంధీ మార్గము, (విజయవాడ నుండి రికార్డు), 7-30 వి. బాల సుబ్రహ్మణ్య భాగవతర్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

మ: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రికార్డు), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 శాస్త్రీయ సంగీతము, (విజయవాడ నుండి రికార్డు). 1-00 స్త్రీ సంసార్, (హిందీ), 1-30 తపతుక్ కాంపోజిక్ ఇయాల్, 1-50 తెలుగు-వా, 2-00 హైదరాబాద్ నివేదిక, 2-10 ఉ-వా, 2-30 హైదరాబాద్ నివేదిక, 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తాకథనాలు: 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తెలుగు-వా, 7-15 గాంధీవర్ (హిందీ), 7-30 కర్ణాటక సంగీతకచేరి, (మద్రాస్ నుండి రికార్డు), 8-55 ఛత్రి నుండి రికార్డు, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 నాటిక, (విజయవాడ నుండి రికార్డు), 9-45 ఫుర్ కిశాత్ నాటిక (హిందీ), 10-15 తపర్దుల్ హుస్సేన్ ఇయాల్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వార్త, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వార్త, 8-45 ప్రసార సమాప్తి.

42.03 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాద్ ఎ వార్త, 12-10 వి. వర్తమాన: వీణ, 12-30 హైదరాబాద్ ఎ వార్త, 1-00 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: కరెంటిక్, 1-30 హైదరాబాద్ ఎ వార్త, 2-00 వాతావరణ సూచన, వి. బాల సుబ్రహ్మణ్య భాగవతర్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సాయం-00 హైదరాబాద్ ఎ వార్త, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వార్త, 9-00 ఆం-వా, 9-15 దేశభక్తి కార్యగీతము ప్రసంగం, (విజయవాడ నుండి రికార్డు), 9-30 హైదరాబాద్ ఎ వార్త, 9-45 మదిమంజూష, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

## విజయవాడ

267.1 మీ (840 కిలోసై)

ఉ: 6 30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని, (హైదరాబాద్ నుండి రికార్డు), 6-55 ప్రసారతరంగిణి, 7-00 తెలుగు-వా, 7-15 గాంధీ మార్గము, 7-30 హైదరాబాద్ ఎ వార్త, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-30 శాస్త్రీయసంగీతము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 గానమధుర, 12-30 కార్మిక కార్యక్రమము, 1-00 పాలగుమ్మి విశ్వనాథం, వీణ, 1-30 లలిత సంగీతం, 1-50 తెలుగు-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతకచేరి, (మద్రాస్ నుండి రికార్డు), 9-00 ఆం-వా, 9-15 దేశభక్తి కార్యగీతము, (కొంచా వెంకటప్పయ్య) ప్రసంగము, 9-30 మనోధుడు నాటిక, 9-45 భాలగుమ్మి విశ్వనాథం: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## నగర వార్తలు

వై. ఎం. సి. ఏ వార్షిక అంతర్ పాఠశాలల వక్తృత్వ పోటీలు

వై. యం. సి. ఏ. వార్షిక అంతర్ పాఠశాలలవిద్యార్థుల వక్తృత్వపోటీలు వచ్చే నెల 8, 15 తేదీలలో బాగాయణ గూడాలోని వై. యం. సి. ఏ. హాలులో జరుగుతాయి. ఈ పోటీలు ఇంగ్లీషు, ఉర్దూ, తెలుగు హిందీ భాషలలో నిర్వహింపబడుతాయి. ఇంగ్లీషు ఉర్దూ భాషలందు వక్తృత్వ పోటీలు 8 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు, 5-30 గంటలకు యే ర్పాటు చేయబడ్డాయి. తెలుగు హిందీ భాషా పోటీలు 15 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు, 5-30 గంటలకు జరుగుతాయి.

ఈ పోటీలలో పాల్గొనగోరు విద్యార్థులు తమ దరఖాస్తులను సెప్టెంబరు 7, 14 తేదీలలో అందునట్లు పంపాలి. ఈ సందర్భంలో యితర వివరాలు తెలుసుకొన తలచినవారు హైదరాబాదు వై. యం. సి. ఏ. కార్యదర్శిని తెలుసుకోవచ్చు.

వర్గి జిల్లాపరిషత్తు హైస్కూలు విద్యార్థి సంఘం

వర్గి, ఆగస్టు 29

వర్గి జిల్లాపరిషత్తు హైస్కూలులో ఈనెల 24వ విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగినవి. అందులో ఈ దిగువ విద్యార్థులు నభ్యులుగా యెన్నికైనారు:

శ్రీజయంత్ కుమార్ అధ్యక్షులు, శ్రీ వి. వెంకట్ రావు కార్యదర్శి, శ్రీ వెంకటేశ్వరరావు సహాయకార్యదర్శి, తరగతి ప్రతినిధులుగా కు లో 8 మంది యెన్నికైనారు.

### జోగిపేటలో శ్రీకృష్ణ జయంత్యుత్సవం

జోగిపేట, ఆగస్టు 29

స్థానిక ప్రభుమందిరం ఆవరణలో యీనెల 23వ శ్రీ అతిసరళపోచయ్య అధ్యక్షతన శ్రీకృష్ణజయంత్యుత్సవం జరిగింది. శ్రీయుతులు ఆచార్య జయరాములు, సి. వెంటయ్య, వి. గాలయ్య ప్రభృతులు శ్రీకృష్ణ తత్వాన్ని గురించి ఉపన్యసించారు.

## కొత్త ఫెర్టి లైజర్ల ఫ్యాక్టరీల నిర్మాణం

### కొత్తగూడెం, వైజాగ్‌లలో చురుకుగా సాగుతున్నదని వార్త

హైదరాబాద్, ఆగస్టు 29

విశాఖపట్నం కొత్త గూడెంలలో నెలకొల్పతలచిన ఫెర్టిలైజర్ల ఫ్యాక్టరీకి శేటాయించబడ్డ స్థలాలలో వాటి నిర్మాణపు పని చురుకుగా సాగుచున్నదని నిన్న ఇక్కడికి అందిన వార్తల వల్ల తెలుస్తున్నది. కొత్తగూడెంలో ఫ్యాక్టరీ నిర్మించుటకు ఆంధ్రా సుగర్సు సంస్థకు విశాఖపట్నంలో ఫ్యాక్టరీ నిర్మించుటకు కోరమండల్ ఫెర్టిలైజర్ల సంస్థకు లైసెన్సులు ఇవ్వబడ్డాయని వార్తలలో పేర్కొన బడినది.

శ్రీమతి నీలాయతుపీర్ మొన్నటి రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయములో కొత్తగా నెలకొల్పబడే యీ ఫెర్టిలైజర్ల ఫ్యాక్టరీలను గురించి అడిగిన అనుబంధ ప్రశ్నలకు కేంద్ర ఇనుము, ఉక్కుశాఖల మంత్రి ఇచ్చిన జవాబులో ఆంధ్రా సుగర్సు సంస్థకు సెరిగపట్ సంస్థనుంచి సాంకేతిక అర్థిక సహాయం పొందుతున్నదని ఈసందర్భములో ఈ రెండు సంస్థలమధ్య జరిగిన ఒప్పందపు నమూనా కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని యీ విషయములో త్వరలో నిర్ణయము తీసుకోబడుతుందన్నారు. 1965 లో కొత్తగూడెం ఫ్యాక్టరీ ఎరువులను ఉత్పత్తి చేయ ప్రారంభిస్తుందని విశాఖపట్నములోని ఫ్యాక్టరీ 1964 నుంచి పని చేయ ప్రారంభిస్తుందని విశాఖలోని ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టుగా ఫ్యాక్టరీ కంపెనీ వ్యవహరిస్తున్నదని అయిన వివరించారు. (ఎ.ఎన్.ఎస్)

## శాస్త్ర, సాంకేతిక పదజాలం గోష్ఠి

న్యూఢిల్లీ, ఆగస్టు 29

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కాలాను కేంద్ర హిందీ శిక్షణ కేంద్రం యేర్పాటు చేసిన శాస్త్ర, సాంకేతిక పదజాలాన్ని గురించిన గోష్ఠి మొన్న ఇచట ప్రారంభమయింది. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన కాలాపు 15 మంది సుప్రసిద్ధ శాస్త్రవేత్తలు ఈ గోష్ఠిలో పాల్గొనగలరని అన్నారు.

శాస్త్ర, సాంకేతిక పదజాలం సంఘము అధ్యక్షులు డాక్టరు డి.ఎస్. కొఠారి యీ గోష్ఠిని ప్రారంభించి ప్రతినిధులకు స్వాగతము చెబుతూ ఉపయోగకరముగానూ, సరళంగానూ, మార్పుచేయనగుణ్యముగానూ ఉండే పట్లు శాస్త్రీయ పదజాలాన్ని రూపొందించాలని ఉద్బోధించారు.

ఈ సంఘము కార్యదర్శి డాక్టరు వి. ఎస్. ప్రసాద్ ఒక వ్యాసము చదివారు. ఈ సంఘ ఉపాధ్యక్షులు, డా॥ వి. ఆర్. నర్వేకర్ యీ సంఘం కార్యక్రమాన్ని వివరించారు.

## శిక్షణనౌక డ్రఫిన్‌లో శిక్షణ

1962 సంవత్సరానికి 76 మంది అభ్యర్థుల ఎన్నిక

బొంబాయి, ఆగస్టు 29

శిక్షణ నౌక డ్రఫిన్‌లో తరిఫీదు పొందడానికి యీ సంవత్సరము ఇంటర్వ్యూకు పిలిచిన 175 మంది అభ్యర్థుల లోనూ 76మందిని ఎంపికచేయడం జరిగింది. మొత్తం 897మంది దరఖాస్తులు పంపారు. వీరిలోగల సింహళ ప్రభుత్వం పంపిన ముగ్గురు అభ్యర్థులకు కూడా ప్రవేశం లభించింది. ఆ 76 మంది లోనూ యీ ప్రాంతివారు కూడా వున్నారు. యం. భరత్ రాజ్, కె. విశ్వనాథన్, ఉ.యస్. రావు.

## ఉద్యోగుల రాష్ట్ర భీమా పథకం

హైదరాబాదు, ఆగస్టు 29

1962 జూలై నాలంలో ఆంధ్రప్రదేశులో ఉద్యోగుల రాష్ట్ర భీమా పథకాన్ని అనుసరించి: గాయపడి, తత్ఫలితముగా శాశ్వత వికలాంగులై 409 మంది కార్మికులకు మొత్తం రు. 8,872.12 పరిహారముగా యివ్వడము జరిగింది. అదనముగా శాశ్వతముగా వికలాంగులయిన 98 మందికి రు. 2,119.17 మొత్తాన్ని పరిహారంగా యిచ్చారు. భీమా చేయించుకుని చనిపోయిన 87 గురి పోషణలోఉన్న వారికి, పోషణపరిహారంగా రూ. 849.80 చెల్లించారు.

ఇదే నెలలో వైద్యసౌకర్యార్థమై రు.66,179.99లను చెల్లించడం జరిగింది. టి. బి. మొదలగు, అపాయకరమైన వ్యాధులకు గురిఅయిన భీమాచేయించుకున్న 128 మందికి వైద్యసహాయంగా రు.2,526.49లను చెల్లించారు. యీపథకము వర్తించే 168 స్థానాలకు రు. 6,811.98 చెల్లించారు. రాష్ట్రములోని వివిధ ప్రాంతాలలో ఉన్న 32 యి. సి. ఐ. డిస్పెన్సరీలలో 140,749మంది భీమాచేయించుకున్న వ్యక్తులకు యీనెలలో చికిత్సజరిగింది.

## 82మందికి సీనియర్ అధ్యాపక ఫెలోషిప్పులు

న్యూఢిల్లీ, ఆగస్టు 29

కేంద్ర సెలక్షను బోర్డు సిఫార్సుపై నెలకు రు. 250 సీనియర్ అధ్యాపక ఫెలోషిప్పులు మంజూరు చేసే నిమిత్తము, భారతప్రభుత్వం అయోగంగా లలో 82 మంది అభ్యర్థులను ఎన్నిక చేసినట్లు కేంద్ర వైజ్ఞానిక పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ పత్రికా ప్రకటనలో తెల్లడించింది. ఈ 82 మంది అభ్యర్థుల జాబితాలో యీ క్రిందివారు కూడా ఉన్నారు:-

సివిల్ ఇంజనీరింగు:- శ్రీ డి. రఘు, శ్రీ అల్లా శ్రీరామమూర్తి, శ్రీ ఎస్. రామచంద్రరావు, శ్రీ హెచ్. ఆర్. శ్రీకంఠయ్య, శ్రీ యస్. రామమూర్తి, కుమారి జి. రమాదేవి, శ్రీ వి. రామమూర్తి.

మెకానికల్ ఇంజనీరింగు:- శ్రీ కె. సీతారామారావు, శ్రీ పుంజి పాపు మోళరావు, శ్రీ సుభాష్‌చంద్ర, శ్రీ యీతంపాటి రామమోహన్, శ్రీ కె. బాల సుబ్రహ్మణ్యం, శ్రీ జి. రామమూర్తి.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగు: శ్రీ వి. సుధాకర్ పెట్టి.

కెమికల్ ఇంజనీరింగు: శ్రీ రామ వసాద్ శర్మ.

## మందుల కర్మాగారానికి ప్రజల సహకారం

### కేంద్ర ఆరోగ్యమంత్రిణి అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 29

కర్మాగారములు రికార్డుటకు ప్రజలు ప్రభుత్వముతో సహకరించాలని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీమతి రాజకుమారి అమృత్ కౌర్ నిన్న ఇచట ప్రకటించింది. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన కాలాపు 15 మంది సుప్రసిద్ధ శాస్త్రవేత్తలు ఈ గోష్ఠిలో పాల్గొనగలరని అన్నారు.

శాస్త్ర, సాంకేతిక పదజాలం సంఘము అధ్యక్షులు డాక్టరు డి.ఎస్. కొఠారి యీ గోష్ఠిని ప్రారంభించి ప్రతినిధులకు స్వాగతము చెబుతూ ఉపయోగకరముగానూ, సరళంగానూ, మార్పుచేయనగుణ్యముగానూ ఉండే పట్లు శాస్త్రీయ పదజాలాన్ని రూపొందించవలసిన ఆవశ్యకతను గురించి ఉద్బోధించారు.

ఈ సంఘము కార్యదర్శి డాక్టరు వి. ఎస్. ప్రసాద్ ఒక వ్యాసము చదివారు. ఈ సంఘ ఉపాధ్యక్షులు, డా॥ వి. ఆర్. నర్వేకర్ యీ సంఘం కార్యక్రమాన్ని వివరించారు.

## కంబోడియాలో "సుప్రతో" విమాన ప్రదర్శనం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

కంబోడియాకు పొరుగున పర్యటన నిమిత్తమై "సుప్రతో" విమానాన్ని యీ నెల 23వ తేదీన ఫ్రాంకోపెన్ విమాన కార్యాలయములో ప్రముఖులకు ప్రదర్శించారు. ఈయాత్రలో 748 విమానం భారతదేశములోనే నిర్మించబడింది.

ఈ ప్రదర్శనకు హాజరైన వారిలో కంబోడియా ప్రధానమంత్రి, కౌన్సిల్ రాష్ట్రాల్, రక్షణమంత్రి, నేపాల్ ప్రధాని అయిన జనరల్ లోక్‌సార్, దూత్య ప్రతినిధులూ ప్రముఖ స్థానిక భారతీయులూ ఉన్నారు.

## కాంగ్రెసులో నాల్గవకాల సభ్యత్వం రద్దు

### పశ్చిమబెంగాల్ ఎం.పి.ల వ్యతిరేకత

న్యూఢిల్లీ, ఆగస్టు 29

కాంగ్రెసుపార్టీలో నాల్గవ కాల సభ్యత్వాన్ని రద్దుచేయాలన్న ప్రతిపాదనను పశ్చిమబెంగాల్ ఎం.పి.లు వ్యతిరేకించారు. దీని సంస్థాగత విషయాలను చర్చించేందుకై నిన్న కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్యను కలిసి తమ రాష్ట్రంలో లోగడ సభ్యత్వము లేదని మాకా తెలిపారు.

అస్సాం కాంగ్రెసు ఎం.పి.లు శ్రీ సంజీవయ్యను కలిసినప్పుడు లోగడ సభ్యులను నిరోధించుటకు 4 అకాల సభ్యత్వాన్ని రద్దుచేయాలని సూచించారు. ఈ సూచనను పశ్చిమబెంగాల్ ఎం.పి లు వ్యతిరేకిస్తూ లోగడ సభ్యత నిర్మూలనకు యిది పరిపాటైన తర్కశాస్త్రమన్నారు.

## ఎగువసీలేరునుబలిమెలలోనే నిర్మించాలట

### ముఖ్యమంత్రి 1959 ఒడంబడికకు కట్టుబడి యుండేట్లు ప్రజలు ఒత్తిడిచేయాలని ఒరిస్సా పి. యస్. పి. తీర్మానం

భువనేశ్వర్, ఆగస్టు 29

ఎగువ సీలేరు ప్రాజెక్టును బలిమెలలో నిర్మించాలని ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు 1959 లో కుదుర్చుకున్న ఒడంబడికకు కట్టుబడి యుండేట్లు ఒరిస్సా ముఖ్యమంత్రిపై ప్రజలు ఒత్తిడితేవాలని ఉత్కళ పి.ఎస్.పి. కార్య నిర్వాహక వర్గం ఒక తీర్మానంద్వారా కోరింది.

ఒరిస్సా ముఖ్యమంత్రి 1959 ఒడంబడికను కాదని రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో చర్చలకు దిగుచున్నారని ఆరోపిస్తూ 4 రోజుల సమావేశానంతరం ఆదివారం పడిన యీ తీర్మానం నేడు పత్రికలకు విడుదల చేశారు. సమావేశం గత వారము జరిగింది.

పోలవరం నిర్మాణ విషయమై జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను ముఖ్యమంత్రి కాపనపత్రతో ప్రవేశపెట్టాలని గూడ తీర్మానంలో కోరబడింది.

పి. యస్. పి. కార్య నిర్వాహక వర్గం మరికొన్ని తీర్మానాలను గూడ చేసింది.

## నూలునుంచి ఉన్నిని విడదీసే పద్ధతి

లండన్, ఆగస్టు 29

ఉన్ని నూలూ కలిపి కొన్ని దుస్తులను తయారుచేస్తారు. దుస్తులు చినిగిపోయినప్పుడు ఉన్ని వృథా అవుతుంది. నూలునుంచి ఉన్నిని విడదీయడము ఇంతకాలమూ సాధ్యపడలేదు. కాని నూలునుంచి ఉన్నిని విడదీసే పద్ధతిని లీడ్స్ విశ్వవిద్యాలయంలోని బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఇప్పుడు కనిపెట్టారు. ఈ విధంగా విడదీసే ఉన్నిని మళ్లీ ఉపయోగించవచ్చు. ఇంత పరిశోధన [illegible] ఉన్ని పరిశ్రమకు [illegible] ప్రయోజనములుంటాయి.

## కార్లపాడులో హరిజన గృహవసతి

### శ్రీ సీతారామారావుచే రెండున్నర ఎకరాల విరాళం

నల్గొండ, ఆగస్టు 29

నకిరేకల్ పంచాయతి సమితి పరిధిలోని కార్లపాడు గ్రామస్థుడు శ్రీ జి. సీతారామారావు హరిజనులకు గృహవసతి నిమిత్తము 2 వేలు విలువ చేసే 2న్నర ఎకరాలభూమి విరాళంగా ఇచ్చారు.

## పాఠశాల విద్యార్థుల ఆరోగ్యసర్వే

### బ్యూరో నేర్పాటుచేయు విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదట

న్యూఢిల్లీ, ఆగస్టు 29

పాఠశాల విద్యార్థుల ఆరోగ్యసర్వే బ్యూరో నేర్పాటు చేయువిషయమై కేంద్రఆరోగ్య మంత్రిత్వం పరిశీలించుచున్నదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఆరోగ్య స్థాయీసంఘ సమావేశం లో ఆరోగ్యమంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృత్ కౌర్ తెలిపింది.

పాఠశాల విద్యార్థుల ఆరోగ్యపరిస్థితి సంతృప్తికరంగాలేదు. కళాశాలవిద్యార్థులుగూడా చాలామంది రెండో ఒక విధమైన వ్యాధితోనో లేక కంటి చూపు లోపాలతోనో బాధపడుచున్నారని ఆమె చెప్పింది.

పాఠశాలలందు పరిశుభ్రమైన త్రాగునీరు, మంచిబెంచీలు, యితర సౌకర్యాలను కలుగజేయాలని సమావేశంలో కోరబడింది.

ప్రాథమిక పాఠశాలల్లో కలుగజేయడానికి ఆరోగ్య సౌకర్యాలను తెలియజేయాల్సిందిగా రాష్ట్రప్రభుత్వాలను కోరుటకుగూడా నిర్ణయించింది.

## రాకపోకలు

సమాచార, వాయుశాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సెప్టెంబర్ 3 వ తేదీన ఉదయం 8 గంటలకు బయలుదేరి నేలకొండపల్లి, తిరుమలాపురం, కొత్తూరు, ఖమ్మంలకు వెళ్తారు. సెప్టెంబర్ 5 వ తేదీన ఉ. 11 గంటలకు హైదరాబాదు తిరిగి వస్తారు.


లేఖావళి

పబ్లిక్ గార్డెన్స్‌లో పఠన మందిరాలు

అయ్యా!

ప్రజలు గుంపులు, గుంపులుగాచేరే స్థానాలలో పగరోద్యానవనాలు కొన్ని ఇలాంటి ఉద్యానవనాలకు ప్రజలు విశ్రాంతికొరకు వస్తుంటారు. ఆ సమయంలో వారికి విజ్ఞానంకూడా లభిస్తే మంచిదనుకుంటాను. హైదరాబాదు పబ్లిక్ గార్డెన్‌లో కేవలం ఒక కాలాల గ్రంథాలయం మాత్రమే ఉంది. వాటికు ప్రత్యేకంగా గ్రంథాలయముండడం హర్షించదగినదే. కాని పబ్లిక్ గార్డెన్‌లో కేవలం కాలాలు మాత్రమేకాదు పెద్దలు కూడా వస్తారు. వీరికి పెద్ద గ్రంథాలయం కావాల్సి కనిపం వార్తా పత్రికలు, వార, పక్ష, మాసపత్రికలుగల ఒక పఠనా మందిరం ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా ఆలోచన. రష్యాలోని ఉద్యానవనాలలో ఇలాంటి పఠనా మందిరాలున్నాయి. కావున పబ్లిక్ గార్డెన్స్‌లో ఇలాంటి "రీడింగ్ రూమ్సు" ఏర్పాటుచేసి ప్రజలకు విశ్రాంతితోపాటు విజ్ఞానం కలిగించే అవకాశం కల్పించాలని తత్సంబంధిత అధికారులను కోరుతున్నాను. ప్రతి ఆదివారము సాయంత్రం "గార్డెన్స్"లో ఆదివారం ప్రవచనంలో ప్రాముఖ్యం వహించినవక్తలు లౌడ్‌స్పీకర్లద్వారా తెలియజేస్తే బాగుంటుందనుకుంటాను. ప్రతి ఆదివారం సాయంత్రం గార్డెన్స్‌లో జరుగుతూ వేలాది ప్రజానీకానికి ఈ విధంగా కాస్త్యుమెంటరీ షోల ద్వారా ప్రభుత్వమునుగూరి తెలియపరిస్తే బాగుంటుందని ఆశిస్తున్నాను.

ఇట్లు

యస్. వెంకటరాయణ

హైదరాబాదు



6 వ సంయుక్త వారం

సాగర్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

మినర్వా - నిజాంబాద్
ఆటలు: 6-00, 9-30.

రాజరాజేశ్వరి వరంగల్ — రమేష్ నిజామాబాద్

—త్రియా రిలీజ్.



22 వ సంయుక్త వారం!

విజయా వారి

గుండమ్మ కథ

తా: యస్. టి. రామారావు, పద్మిని, నాగేశ్వరరావు, జమున, యస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

నిర్మాత: నాగిరెడ్డి అండ్ చక్రపాణి
దర్శకత్వం: కె. శాంతేశ్వరరావు (B.A)

ప్రభాత్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-45, 6-00, 9-30

—విజయా విడుదల.



నాణేపు నాణేవారాలు

మెసర్స్ కల్పా సూర్యనారాయణ
కమిషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఆగస్టు 29

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100కిలోలు గ్రాములు)

| | |
|---|---|
| పాలకుర్రులు బియ్యం | 56-00 58-50 |
| గుజ్జలు | 60-00 62-00 |
| నెం. 19 సెంబల్లు | 54-00 56-00 |
| దొడ్డుబియ్యం | 50-00 52-00 |
| గర్కులు | 52-00 54-00 |
| బాసకరాలు | 55-00 59-00 |
| ఇంగారుతీగెలు | 65-00 68-00 |
| గాజులబియ్యం | 44-00 48-00 |
| 24 సెంబల్లు | 66-00 68-00 |
| యస్. టి. టి. బియ్యం | 64-00 65-00 |
| సాంబల్లు | 68-00 70-00 |
| వరంగల్ పొంబల్లు | 68-00 70-00 |
| కుసుమ బియ్యం | 59-00 60-00 |
| పచ్చజొన్నలు | 40-00 42-00 |
| తెల్లజొన్నలు | 40-00 44-00 |
| తెల్లజొన్నలు | 45-00 51-00 |
| పసుపు | 180-00 185-00 |
| కందులు పెద్దవి | 56-00 60-00 |
| కందులు చిన్నవి | 51-00 55-00 |
| మినుములు | 69-00 75-00 |
| పెసలు | 46-00 49-00 |
| పెసలు | 41-00 46-00 |
| ఉలవలు | 81-00 82-75 |
| శెనగలు | 62-00 76-00 |
| మరపాయలు | 170-00 250-00 |
| చింతపండు | 70-00 112-00 |
| పల్లిగడ్డ | 16-00 18 75 |
| తెల్లిగడ్డ | 100-00 110-00 |
| తెల్లనువ్వులు | 95-00 115-00 |
| ఆముదాలు | 62-00 68-75 |
| ధనియాలు | 55-00 61-00 |
| కుసుమలు | 68-00 67-00 |
| ఇలాతిపల్కు పెద్దది | 104 00 108-00 |
| ఇలాతిపల్కు నం. 1 | 75-00 87-00 |
| బర్ నిగోధుమలు | 60-00 70-00 |
| శర్బతి గోధుమలు | 49 00 68 00 |
| పత్తిగింజలు | 38 00 38-50 |
| కందిపప్పు పెద్దది | 77-00 79-00 |
| కందిపప్పుచిన్నది | 72-00 74-00 |
| పెసరపప్పు | 58-00 58 50 |
| మినుపప్పు | 106-00 118-00 |
| పెసరపప్పు | 62-00 64-00 |
| పట్కిమూంగ 210కిలోలు | 19-50 19-62 |
| కట్టిపిండి | 26-00 26-12 |



దిబాన్ దేవిడి వద్ద

2-9-62 ఆదివారం

ఉ॥ 10 గం॥

గొప్ప వేలం

రంగూన్ కేసు దూతములు, బానములు, కలువులు, కట్టిలు, కరుగేటెడ్ టింక్‌షీట్లు, ఇనుప కమ్మలు, గర్డర్లు, మరియు నిర్మాణపు వస్తువులు పర్నిచర్, ట్రాన్సరీ, స్క్రూలు, బరక్ మంచములు, సైకిళ్ళు హెచ్. ఇ. హెచ్. విజాక్స్ మోటార్ భాగాలో గల ఉపయోగించబడిన విడిభాగములు పైర్లు ట్యూబులు గలవు.

సెప్టెంబర్ 1 వ తేదీ శనివారం తనిఖీ

కె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

ఫోన్: 5111



భారతప్రభుత్వ బహుమతిబాండ్ల డ్రా

దిగువ పుదహరించిన ప్రకారం బహుమతులు 9 వ డ్రాను హైదరాబాదులో 1-9-1962 శనివారం ఉ॥ 10-0 గం॥ నిర్వహించబడును.

| హోటల్ పేరు | శేటాయించిన బహుమతులు | |
|---|---|---|
| ఉస్మానియా జిమ్కానా (పబ్లిక్ గార్డెన్స్‌లో) | రు. 100/- విలువ "ఎ" | రు. 5/- విలువ "ఎ" |

డ్రా చూచుటకు అందరికి స్వాగతము



మీకు ఎన్నడూ తెలియదు

నగర కేంద్ర ముఖ్యమైన పబ్లిక్ గార్డెన్స్, కెఫ్టీరియట్, ఇ. ఎ. సి. ఆఫీసు, అకౌంటెంట్ జనరల్స్ ఆఫీసులు, క్యాన్సర్ ఆస్పత్రి, నిలోఫర్ ఆస్పత్రి సమీపమున మరియు రెడ్‌హిల్స్ పాస్పుకు కొట్టిగా ఎదుట అందమైన 1000 చ. గజముల ప్లాటులో, నిర్మాణపు భాగము 1870 చ. అడుగులు మరియు టుట్టూ ప్రహరీగోడ గలిగి అధునాతన సౌకర్యములు పుష్కలంగా కలిగి అమ్మకమునకు సిద్ధముగానున్నది

నిరాశక్తులెందరో మాతో సంప్రదించిరి

సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్,
మిట్టిగోడ: హిమాయత్‌నగర్
హైదరాబాద్.

సమయము: ప్రతిరోజు
సా॥ 5-0 నుండి 6-30 మధ్య
ఫోన్: 85848. (Bahar)



మావద్ద దొరకుగ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, శక్తిగేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(దెమ్మిపైన 187 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(దెమ్మిపైన 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెని హంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
దెమ్మిపైన 311 పేజీలు (పోస్టేజీతో) } రూ. 2-00

కీ॥ శే॥ కురుగంటి సీతారామయ్యగారి ప్రచురణలు.

| | |
|---|---|
| (1) కురుగంటి కథావళి | రూ. 1-50 |
| (2) కుడ్డర్శనములు | రూ. 1-00 |
| (3) కురుగంటి వ్యాస లహరి | రూ. 2-50 |

వైతన్యవంతమైన మహాయుగంలో తెలుగు వారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల)
నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
ఖిల్లా బాగ్‌రోడ్, హైదరాబాద్



12 వ సంయుక్త వారం

గౌతమీ ప్రొడక్షన్స్

మహామంత్రి తిమరుసు

తా॥ యస్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, ప్రభాకరరెడ్డి, రాజశ్రీ, దేవిక, ఎస్. వరలక్ష్మి.

అభిరుచి

కమల్ హైదరాబాద్ — ప్యారడైజ్ నిజాంబాద్

ఆటలు: 6-00, 9-30.

మరియు లక్ష్మి వరంగల్ — వాణి విడుదల.



8 వ సంయుక్త వారం!

కరక్ ప్రొడక్షన్స్ సమర్పించు

మోహన్ సేగల్స్

అన్‌పడ్

తా॥ మూలాసిన్హా, కాంచనాజంఘ, ధర్మేంద్ర, కళికళ, మోహన్ కోటి, సుశీల మరియు నజీర్ హుసేన్.

రచన అండ్ దర్శకత్వం: మోహన్ కుమార్
సంగీతం: మదన్ మోహన్
నిర్మాణం: రాజేంద్రభటియ

విజయ్ టి హైదరాబాద్ — ప్రకాష్ మంగళ్ హాట్

ప్రతిరోజూ 3 ఆటలు: 2-30, 6-30, 9-30

మరియు విజయ- లాతూర్

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

## జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు

### డిసెంబర్ 22న బెంగ్లూరులో ప్రారంభం

బొంబాయి, ఆగస్టు 29

19వ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు డిసెంబరు 22 నుండి బెంగ్లూర్‌లో నిర్వహించబడతాయి. 1962 జనవరి 8 వరకు జరుగు యీ పోటీలందు 17 జట్టులు పాల్గొంటున్నాయి.

బెగ్లూర్ ఛాంపియన్‌షిప్ పోటీలందు రైల్వేస్, విజాగ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కేరళ, రాజస్థాన్, మైసూర్, గుజరాత్, ఒరిస్సా, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, అస్సాం, మద్రాసు, సర్వీసెస్, పంజాబ్, ఢిల్లీ, మహారాష్ట్ర జట్టులు పాల్గొంటాయి. పోటీ ప్రాసు ఆఖరి భారత ఫుట్‌బాల్ ఫెడరేషన్ ప్రకటించింది. మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ జట్టుల మధ్య మొట్టమొదటి పోటీ అట డిసెంబర్ 22న జరుగుతుంది. రైల్వేస్ 1962 జనవరి 6న జరుగుతుంది.

ప్రథమ జూనియర్ నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు పశ్చిమ బెంగాల్ బన్నూర్‌లో జరుగుతాయి. ఈ పోటీలకు యింకా తేదీలు నిర్ణయించబడలేదు.

## విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 10 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 29

భారత దేశంలోని విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సంస్థలు 1962 మార్చిలో 1786.7 మిలియన్ కిలోవాట్లు విద్యుత్తి ఉత్పత్తి చేశాయి. అందులో 1475.9 మిలియను కిలోవాట్ల విద్యుత్తు వాడకం చార్జులకు విక్రయించారు.

1961 మార్చిలో ఉత్పత్తి అయిన విద్యుత్తు 1577.4 మిలియను కిలోవాట్లుకాగా 1262.7 మిలియను కిలోవాట్లు వాడకం చార్జులకు విక్రయించారు.

1951లో 478.4 మిలియను కిలోవాట్లు ఉత్పత్తి కాగా 376.5 మిలియను కిలోవాట్లు వాడకం చార్జులకు విక్రయించడం జరిగింది. 1962 మార్చిలో ఉత్పత్తి అయిన విద్యుత్తు 1961 మార్చిలో ఉత్పత్తి అయిన దానికి 10 శాతం ఎక్కువ.

## వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు చంద్రయ్య
ఫోన్ నెం. 4890

హైదరాబాద్, ఆగస్టు 29

| | |
|---|---|
| బంగారం | 129-00 |
| ఆర్నోర్ ఫిన్ | 129-25 |
| నవరసు | 100-00 |
| వెండి(1 కిలో) | 220-00 |
| చిల్లర | 2-25 |

## వేటిరాణి వేటిరాణి

పుట్టింటి అక్షి మిగతావారికి దక్కకుండా అంతా తనదే కైంకర్యం చేసుకోవాలని ప్రయత్నించే గయ్యాళి గంపలు యీ చిత్రంలో మీరు చూస్తారు.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్:

# కులగోత్రాలు (తెలుగు)

నిర్మాత: ఎ. వి. సుబ్బారావు కథ, దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు.

దీపక్ మహల్ హైదరాబాద్ — రాజేశ్వర్ నిజాంబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30.

మరియు శ్రీనివాస్ వరంగల్ — విక్టర్ ప్యాలెస్ నిజామాబాద్

—వసయుగ.

## జాదేవల్లి హైస్కూలు విద్యార్థి సంఘ కార్యవర్గం

ఆదిలాబాద్, ఆగస్టు 29

జిల్లా పరిషత్తు హైస్కూలు జాదేవల్లి (స్టేషన్ ఆదిలాబాద్) యందు ఇటీవల జరిగిన విద్యార్థి సంఘపు ఎన్నికలందు 1962-63 సంవత్సరమునకు ఈ క్రింది వారు ఎన్నుకొనబడినారు:-

అధ్యక్షుడు: టి. వెంకటయ్య, కార్యదర్శి: అసద్ అలి, సహాయ కార్యదర్శులు: మల్లయ్య, టి. కృష్ణయ్య, పెంటయ్య, చిట్టిబాబు. పోషకులు: శ్రీయుత ఎస్. రామచంద్రరావు (ప్రధానోపాధ్యాయుడు.) పలకోపాధ్యాయులు: శ్రీ యు తు లు కె. శాస్త్రమూర్తి, వి. పర్వతరాజు, వి. వెంకటస్వామి, వి. పర్వతేది లింగం మరియు టి. లుగ్గారావు గారలు.

## కొత్తపేట స్కూలులో 9వ తరగతి యేర్పాటు

కరీంనగరం, ఆగస్టు 29

కొత్తపేట స్కూలులోయీనెల 16 న 9 వ తరగతి ప్రారంభించబడింది, గ్రామస్థులంతా పట్టుదలచే యీ కార్యక్రమమును వర్తాలు కురుస్తున్నా లెక్కచేయక 1000/- రూపాయలు కంట్రిబ్యూషన్ క్రింద కట్టుటకు ప్రోగు చేసినారు. యీ సందర్భములో విరాళములు యిచ్చిన దాతలకు మరియు దీనికి చేయూత నిచ్చిన శ్రీ వి. లక్ష్మీకాంతరావు యం. యల్. సి. గారలకు ధన్యవాదాలు అందచేస్తూయిక్కడందు అభివృద్ధికూడ తోడ్పడవలసిందని స్థానిక విద్యా కమిటీ కార్యదర్శి విజ్ఞప్తి చేశారు.

## త్వరలో బాలల మ్యూజియం ఏర్పాటు

### రాష్ట్రశిశు సంక్షేమ మండలి సంకల్పం

హైదరాబాదు, ఆగస్టు 29

ఆంధ్రప్రదేశ్ శిశు సంక్షేమమండలి ఆధ్వర్యాన త్వరలో బాలల మ్యూజియము ఏర్పాటు చేయబడనున్నట్లు తెలుస్తున్నది.

ఇందోర్‌లోని కాలిదాస పరిషత్తువారు ప్రపంచ బాలల ఉత్సవాలను నవంబరు 10 నుండి నెలరోజులపాటు నిర్వహించనున్నారు. ఆ ప్రదర్శనములో చేర్చడానికి బాలలు చేసిన చిత్రాలు, బాలల ఇతర ఉత్పత్తులు, వివిధ ప్రాంతీయ కళల్లో బాలల ప్రతిభాలు పరిపంపబడినవి. కాబట్టి శిశు సంక్షేమమండలిని కోరుతున్నది, పంపే ప్రతివస్తువుతోను బాలుని పేరు, వయస్సు, వస్తువును గురించిన అదు వివరణ ఉండాలని ఆ యా వస్తువులు అర్హులు 15 లోగా కాబట్టి శిశు సంక్షేమమండలి గౌరవ అధ్యక్షులైన కార్యదర్శి, 6-3-11కి. దేవుంపేట చిరుజామాను సంపాలని తెలుపబడుతున్నది. ఈ పంపిన వస్తువులు మండలి స్వాధీనంలోఉండి బాలలతో త్వరలో ఒక బాలల మ్యూజియం ఏర్పాటు చేయబడగలదు.

## గట్టిగాజుతో తయారైన విమానం బీగిల్ ఐరి

లండన్, ఆగస్టు 29

పగళాగము గట్టిగాజుతో నిర్మించిన విమానం బీగిల్ ఐరి మొదటి ఆకాశయానం నవంబర్‌లోని షోరాముతో జరిగినది. ఈ విమానం చాలా గట్టిగానూ ఉంటుంది. కేబిన్ గ్లాసూ ఉంటుంది. నలుగురు ప్రయాణం చేయవచ్చు. రోల్స్-రాయిస్ కాంటిస్టెంటల్ ఇంజన్లు రెండింటిని అమర్చినారు ఈ విమానమునకు. ఫారన్‌బరోలో సెప్టెంబర్ 8 నుండి 9వరకూ జరిగే విమానాల ప్రదర్శనలో యీ విమానమును కూడా చూపిస్తారు.

గంటకు 200 మైళ్లు పోతుంది. క్రూయిజ్ స్పీడ్ కంపెనీ లిమిటెడ్ అను లండనసంస్థ బీగిల్ ఎయిర్‌క్రాఫ్ట్ లిమిటెడ్ నిర్మించింది ఈ విమానమును.

## భారత దేశంలో ఇద్దరు బ్రిటిష్ విద్యార్థుల విద్యాభ్యాసం

లండన్, ఆగస్టు 29

కామన్ వెల్త్ విద్యా పథకమునకు ఉపకార వేతనాల సాధకర్యంతో భారత దేశంలో విద్యాశిక్షణ పొందడానికి లండన్‌లోని రాయల్ కాలేజి ఆఫ్ విద్యార్థులిద్దరు ఆగస్టు 2 వ తేదీన భారత దేశానికి వెళ్ళారు. వారి పేర్లు డెంక్ లూషీర్ (వయస్సు 25) తేమ్సు ఎల్ జాన్‌సన్ (వయస్సు 28) జరోజా విశ్వవిద్యాలయం సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో డాక్టరేట్ రెండు సంవత్సరాలు శిక్షణ పొందుతారు. శాంతినికేతనంలో ఒక సంవత్సరమూ, జరోజా విశ్వవిద్యాలయంలో ఒక సంవత్సరమూ డాక్టరేట్ శిక్షణ పొందుతారు.

## విజయవాడ బట్టల మార్కెట్టు

### మున్సిపల్ ఆఫీసు ఆవరణలో నెలకొల్పే సూచన

విజయవాడ, ఆగస్టు 29

పరి లక్షల దూపాయల ఖర్చుతో విజయవాడలో విశ్వాంధ్ర తలపెట్టిన బట్టల మార్కెట్ భవన నిర్మాణం ప్లానులను ప్రభుత్వం అంగీకరించింది. యిందుకు క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ వారు తమ హార్దం తెలిపివున్నారు.

ఈ మార్కెట్ భవనాలను యిది వరకు మునిసిపల్ కార్యాలయంఉన్న ప్రాంతంలో 200 గదులతోనిర్మిస్తారు. ఈ భవన నిర్మాణానికి అయ్యే [illegible] నమూనా ముందు [illegible] పట్టు జరిగా ఖర్చయ్యే విధంగా ఇరవై సంవత్సరాల వరకు గదులను అద్దెకు తీసుకుంటా యీ కాలి స్థలమును విక్రయం పాతకులకు తెలియవలె.

## బాలల చలనచిత్ర సంఘం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

బాలల చలనచిత్ర సంఘం వివిధ కార్యక్రమాలను పరిశీలించాల్సిందిగా ముగ్గురు అధికారులను కోరడం జరిగిందనీ, ఇద్దరు ఉద్యోగులనుంచి నివేదికలు అందాయనీ, మూడవనివేదిక త్వరలో రాగలదనీ బాలల చలనచిత్ర సంఘం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశానికి ముగ్గురు అధికారులే నియమించబడ్డారనీ కేంద్ర సమాచార శాఖామంత్రి శ్రీ కాన్ కాన్ నిన్న లోక్‌సభలో శ్రీ ఆర్. ఎస్. కోకాటి ప్రశ్నకు యిచ్చిన లిఖితసమాధానంలో తెలియజేశారు.

## రష్యా ప్రభుత్వపు విద్యార్థి వేతనాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 29

1962 - 63 లో వివిధ విషయాల్లో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యాభ్యాసం పరిశోధన నిమిత్తం రష్యా ప్రభుత్వం ఇవ్వజూపిన స్కాలర్‌షిప్పులకు గాను 30 మంది అభ్యర్థులను యెన్నిక చేయడం జరిగింది. ఎన్నిక చేసిన అభ్యర్థుల జాబితాలో యీ క్రిందివారు కూడా వున్నారు:-

శ్రీ కొటుమళ్ళ పీటర్ మహారంజన్- (యంత్రపరిశ్రమలు.) శ్రీ రోపకి లక్ష్మణమూర్తి - (పశుసంపద పెంపొందించి.) శ్రీ వేముగిరి జాన్ బాబ్ ఆండ్రూస్ - (ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్) శ్రీ శంకర్ ప్రసాద్ పాల్ (వైద్యం.)

## దేశపురోభివృద్ధికి సమష్టి కృషి

### విజయవాడబట్టల వర్తకులపభలో మంత్రి శ్రీ ఆలపాటి హితవు

విజయవాడ, ఆగస్టు 29

విజయవాడ క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ 28వ వార్షికోత్సవము యీ నెల 24 యిక్కడ జరిగింది. ఈ వార్షికోత్సవానికి కాసర మండల సభ్యులు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక వ్యవహార శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సభకు అధ్యక్షత వహిస్తూ దేశపురోభివృద్ధికి వ్యాపారసంస్థల అభివృద్ధి అవసరమని ప్రభుత్వం కూడా సహాయం చేస్తుందని తెలియచేశారు. సమష్టిగా కృషి చేస్తే కార్యక్రమాలు జయప్రదము అవుతాయనీ, అందుకు ఈ సంస్థ నిదర్శనమనీ చెప్పారు.

అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ గ. ధి రమచందదసరావు అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ వీరభద్రరావుగారు సభకు ప్రారంభిస్తూ ప్రజాశక్తులలో మన రాష్ట్ర జనాభా నిష్పత్తిని బట్టి మనకు రావలసిన వాటా రావటము లేదనీ, అందువలన మన రాష్ట్రము పారిశ్రామికంగా అభివృద్ధి కావటానికి ఆటంకం కలుగుతోందనీ అన్నారు.

వ్యాపారస్తులు పరిశ్రమలు స్థాపించటానికి ముందుకు రావాలనీ, ప్రభుత్వం కూడా పూర్తి సహకార మిస్తుందని ముఖ్యమంత్రి తెలియచేశారని ఆయన అన్నారు.

అమ్మకపన్ను అధికారులు, వ్యాపారస్తులు కలసి కూర్చొని చర్చించుకుంటే అనేక సమస్యలు పరిష్కార మౌతాయన్నారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావుగారు ప్రసంగిస్తూ ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న ఒట్టం మార్కెట్ నిర్మాణము త్వరలో పూర్తిఅవుతున్నదనీ అందుకు కావల్సిన భవన నిర్మాణం ప్లానులను ప్రభుత్వం అంగీకరించిందని తెలియచేశారు.

పట్టణంలో మురికినీటి వదలం సత్వరంగా అమలు జరిపించాలనీ, విజయవాడమునిసిపాలిటీని కార్పొరేషన్‌గా చేయాలని కోరారు.

శ్రీ యు తు ల ఆ. యస్. కాలా అమ్మకపన్ను సు బ్బా రావు గుప్త, [illegible] వెంకటేశ్వర్లు, [illegible] శ్రీ [illegible] గోళ్ళ వెంకట సుబ్బయ్య అధ్యక్షులు విశేషకృషి సలుపుతున్నారు.

శ్రీ గుడివాడ పేరాల సందర్శన సమర్పణ చేశారు.

ఉదయం టీ కేగింపు అనంతరము శ్రీ గుడివాడ పేర్నాల శాఖీయ సభలాన్ని, శ్రీ గోళ్ళపానకాలరావు సంఘ సభలాన్ని ఆవిష్కరించారు.

మాజీ సంవత్సరానికి యీ క్రింది వారిని కార్యవర్గంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు:- శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు:- గంధి రమచందదసరావు, కార్యదర్శి. శ్రీ కొప్పు కాపూరి సత్యనారాయణ సహాయ కార్యదర్శి శ్రీ చలవాది పాండురంగయ్య మొ॥ 18 మంది సభ్యులు. (స్వ వి.)

## విశాఖపట్నంలో రవీంద్ర మండపం

### రాష్ట్రమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 29

హైదరాబాదుకు 45 మైళ్ళదూరంలో వున్న విశాఖపట్నంలో రూ. 80 వేలు ఖర్చుతో నిర్మించబడ్డ రవీంద్ర మండపానికి రాష్ట్ర ప్రణాళికలు సంచాయతీశాఖ శాఖామంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి యీ నెల 26 న ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు హైదరాబాదు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎం. లోకేశ్ రెడ్డి ఎం. ఎల్. సి. అధ్యక్షత వహించారు.

## ఆరు రాష్ట్రాలలో జిల్లా రోడ్డు మ్యాపుల తయారీ

### కేంద్రం చే 7 నెల లక్షల ఖర్చు మంజూరీ

న్యూఢిల్లీ, ఆగస్టు 29

ఇంతవరకు ఆరు రాష్ట్రాలలో- అస్సాం, బీహార్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మద్రాసు, రాజస్థాన్ రాష్ట్రాలలో- జిల్లా రోడ్డు మ్యాపులు తయారైనట్లు తెలుస్తున్నది. హిమాచల ప్రదేశ్, త్రిపుర, మణిపూర్, అండమాన్ నికోబార్ దీవులు- యీ కేంద్ర పాలిత ప్రాంతాలలో కూడ ఇలాంటి మ్యాపులు తయారైనాయి.

దేశమంతటా సమన్వితమైన రోడ్డు అభివృద్ధి పథకాన్ని రూపొందించగలందులకై పూర్తి వివరాలతో ఇలాంటి మ్యాపులను తయారుచేయాలని నిశ్చయించబడింది. ప్రభుత్వం యొక్క వివిధ సంస్థల ద్వారా దేశంలో ఇప్పుడు గ్రామ ప్రాంతాలలో అనేక రోడ్లు నిర్మించబడుతున్నాయి. గ్రామ ప్రాంతాల నుంచీ రాష్ట్ర రహదారులూ జాతీయ రహదారులలో మంచి రోడ్లు ఏర్పాటు చేయడం, స్థానిక అవసరాలూ, వీటిని దృష్టిలో పెట్టుకుని యీ మ్యాపులు ప్రత్యేకంగా తయారుచేయబడినాయి. గ్రామ ప్రాంతాలలోని మట్టి రోడ్లను కంకర రోడ్లుగా మార్చేవిషయంలో కార్యాచరణక్రమాన్ని నిర్ణయించడానికి కూడ యీ మ్యాపులు తోడ్పడతాయి. అవసరమైన భవిష్యత్తులో నిర్మించదలచిన రోడ్లను కూడా యీ పటాలలో సూచించారు.

ఈ పటాల తయారీకోసం కేంద్ర ప్రభుత్వం యింతవరకు రు. 7,50,000 సైదిలకు పొమ్ము మంజూరు చేసింది. మిగతా రాష్ట్రాలలో కూడా యీ మ్యాపులను త్వరితంగా తయారుచేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

## పోతురెడ్డిపాలెంలో హత్య

### హైదరాబాదుమండివచ్చిన పోలీసుకుక్క జిక్కి అన్వేషణ

బందరు, ఆగస్టు 29

బందరుకు 8 మైళ్ళ దూరములో గల పోతురెడ్డిపాలెం గ్రామంలో శ్రీ పోతురెడ్డి సుబ్బారావు కుమారుడు శ్రీ యతిరాజులు వయస్సు 20 యేండ్ల యువకుడు 27 వ తేదీన హత్య చేయబడినాడు. అతనికి రక్షణ, శ్రద్ధతో కట్టబడి వుండు [illegible] గారుని ఎవరో హత్యచేశారని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

హైదరాబాదునుండి పోలీసుశోధన శాఖకు చెందిన శ్రీ కె. రంగస్వామి జిక్కి అనే పోలీసుకుక్కను తీసుకువచ్చి హత్యజరిగిన ప్రాంతంలో పరిశోధన సాగిస్తున్నారుజిక్కి ప్రాంతంలోవున్న ఒక కొలమలోకిదిగి కొంతసేపు అన్వేషణ జరిపింది. (ఆ. వి.)

## గ్రామం మార్పిడి

హైదరాబాద్, ఆగస్టు 29

నల్లగొండ జిల్లా మార్యాపేట తాలూకాలో ఉన్న నేతపోలు గ్రామం అదే జిల్లాలోని హుజూర్ నగర్ తాలూకాకు మార్చబడిన కారణంగా ఎక్సైజ్ వ్యవహారాలనిమిత్తం యీ గ్రామాన్ని హుజూర్‌నగర్ ఎక్సైజ్ రేంజ్‌లో చేరుటకై చేర్చాలని ప్రభుత్వం ఆదేశించింది.

## సౌజన్య సేవా సమితి

[చంతల్‌గూడా] యందు ఆగస్టు 31 వ తేదీ నుండి 26 వరకు శ్రీకృష్ణ జయంతి ఉత్సవములు జరిగిన సందర్భముగా హరికథలు, నాటకాలు, సినిమా ప్రదర్శనలు గీతా భజనలు జరపబడినవి. ఆటల పోటీలలో నాటకాలలో బ్యాపరచన పోటీలలో బెగ్గినవారికి రాష్ట్రమంత్రిణి శ్రీమతి టి. యస్. సభాలక్ష్మి బహుమతులుబందచేశారు.

### ఆకాశవాణి హైదరాబాదు

విజయవాడ కేంద్రాల సంయుక్త గ్రామీణ కార్యక్రమ సలహా సంఘములో శ్రీమతి వి. వాణి రమణారావు [కర్నూలు] రెండు సంవత్సరాల పాటు సభ్యురాలుగా నియుక్తయయ్యారు.

## షెడ్యూల్డు జాతుల బ్లాక్కులు

### విస్తరణాధికారులకై రాంచీలో పునశ్చరణ కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

వివిధ రాష్ట్రాలలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ, షెడ్యూలు జాతుల అభివృద్ధి బ్లాకులలో పని చేస్తున్న బ్లాకు డెవలప్‌మెంటు అధికారులు, విస్తరణాధికారులు (వ్యవసాయం) సాంఘిక విద్యా వ్యవస్థాపకులు, ముఖ్యనేపిలకు అదిమ జాతుల జీవనము గురించి, సంస్కృతిని గురించి శిక్షణ యిచ్చేందుకు రాంచీలో ఒక పునశ్చరణ అధ్యయన కేంద్రం నెలకొల్పబడింది.

ఇతర తరహాలో నిధులు శిక్షణకు కూడ తగు ఏర్పాట్లు చేయబడుతున్నాయి. కాస్త్రీ ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు శిక్షణ నిమిత్తము పంపే అదిమజాతి సంక్షేమ అధికారులు, బ్లాకు డెవలప్‌మెంటు అధికారులను ఇదే విధంగా తర్ఫీదు చేయగలందులకై టూటా సాంఘిక కార్యక్రమ సంస్థకుగాంట్లు యివ్వబడుతున్నాయి.

కేంద్ర వ్యవహారాలశాఖ ఉపమంత్రిణి శ్రీమతి యం. చంద్రశేఖర్ లోక్‌సభలో ఈనేల ఒక ప్రశ్నకు లిఖితముగా జవాబిస్తూ పై సంగతి చెప్పడించారు.

అదిమజాతులకు చెందినవారికే, అదిమజాతుల అభివృద్ధి బ్లాకులలో నిబంధనగా నిర్దేశించబడినవి నియమించాలని, ప్రణాళికా పథకాలసంక్షేమ శాఖాలకు సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ పరిశీలక బృందం, ఎర్విన్ సంఘం నివేదికలు చేశాయని మంత్రి వివరించారు.

షెడ్యూల్డు ప్రాంతాలు, షెడ్యూల్డు జాతులకమిషనుకూడా యిలాంటి సూచనే చేసిందనీ, అదిమ జాతుల అభివృద్ధి బ్లాకులలో పనిచేసే సిబ్బందికి తగిన వ్యవస్థద్వారా అనుకూలమైన శిక్షణ యిప్పించాలనికూడా ఎర్విన్ సంఘము సూచన చేసింది.


## ప్రయాణీకుల కొక శుభవార్త!

ప్రయాణంలో "హాయి" గొలిపే ప్రతి వస్తువు

అన్ని రకముల హోల్ సాల్స్, రిటేల్ సేలులు, ఎటాచ్ సేలులు, డాక్యుమెంట్స్ సేలులు, ఫైల్స్ సేలులు, బ్రీఫ్ సేలులు మరియు అనేక రంగులలో సంచులు పిల్లల దోమతెరలు, స్త్రీ, పురుషులకు స్వెట్టర్లు, మనీపర్సులు, బెల్టులు, పిక్‌నిక్ సెట్స్, కెమెరా కేసులు మొదలగునవి మరియు టార్చిలైట్లు—

* మన్నిక గల వస్తువులకు
* సమ్మతమైన వ్యాపారమునకు
* సరిపడేటి ధరలకు

# సన్ ఫైన్ స్టోర్

అబిడ్‌రోడ్, హైదరాబాద్ (4) కు దయచేయండి

పండుగ పొరకార్థము పాపు అదివారం ప్రత్యేకంగా తెరచి ఉంచబడును.


## సెంట్రల్ రైల్వే
## టెండర్ నోటీసు

నెం. 55/3/1962/ Catg/KzJ/3.

నిజాంబాద్‌లోని డివిజనల్ సూపరింటెండెంట్ (కేటరింగ్) కార్యాలయంలో రెండు రూపాయలు నష్టంగా వచ్చిగాని పోస్టుద్వారా పంపినగాని చెల్లిస్తే లభించగల నిర్ణీత ఫారములపై టెండర్లు కోరబడుతున్నవి. ఒక పేరాదిపాటు యూనిఫారములు ఉతుకుటకు, యీ క్రింద వస్తువులు అరు నెలలపాటు (ఉల్లిపాయలు, అలుగడ్డలైతే మూడు నెలల కొరకే) కాజీపేట స్టేషన్‌లోని కేటరింగ్ యూనిట్‌కు 1-10-1962 నుండి సప్లయి చేసేందుకు ఈ టెండర్లు ఉద్దేశించబడినవి.

| వివరణ | కంట్రాక్టు విలువ అంచనా |
|---|---|
| 1. [illegible] పరకాలాలు (నియ్యం, పప్పులు వగైరా) | రు. 40,000 |
| 2. మాంసాహార వస్తువులు (కోడి, చేపలు, కోళ్ళు, మాంసం) | రు. 6,000 |
| 3. పేపరి వస్తువులు (బెడ్, బిస్, బాక్సులు వగైరా) | రు. 2,500 |
| 4. కైలుకొన్గు, పంటకెరకు | రు. 6,000 |
| 5. కర్రిలేని చెన్న (నేయికొరకు వాడుకొనుటకి ఉప్పుకలుపని తెల్లని చెన్న) | రు. 2,500 |
| 6. పాల్ వస్తువులు (పక్కలు, తమలపాకులు, ఆర్డా వగైరా) | రు. 2,500 |
| 7. ఉల్లిపాయలు, అలుగడ్డలు | రు. 2,500 |

టెండరు ఫారాలు పోస్టుద్వారా తెప్పించుకొనేవారు పూర్తి పేరు చిరునామాలిస్తూ ఏయే వస్తువుల సప్లయి విషయమై టెండరు ఫారాలు కావాలో స్పష్టంగా తెలుపాలి. సమూహాలతోపాటు సీలువేసిన కవరులో టెండర్లు అందజేయాలి. 1962 సెప్టెంబరు 15 మధ్యాహ్నం 3 వరకు టెండర్లు స్వీకరించబడుతాయి, అదే రోజు 3.15 లకు టెండర్లు విప్పుతారు. టెండర్ ఫారాలు కార్యాలయం పనిచేసే రోజుల్లో ఎప్పుడైనా 14-9-1962 వరకు మధ్యాహ్నం 3 గంటల వరకు ఇవ్వబడుతాయి. ధరావతు మొత్తాన్ని నిజాంబాద్ డివిజనల్ సేల్ మేనేజర్ 14-9-1962 మధ్యాహ్నం 3 వరకూ స్వీకరిస్తారు.

## సెంట్రల్ రైల్వే
## టెండర్ నోటీసు

నెం. 54/3/1962/ Catg/Sc/39

నిజాంబాద్‌లోని డివిజనల్ సూపరింటెండెంట్ (కేటరింగ్) కార్యాలయంలో రెండు రూపాయలు నష్టంగా వచ్చిగాని పోస్టుద్వారా పంపినగాని చెల్లిస్తే లభించగల నిర్ణీత ఫారములపై టెండర్లు కోరబడుతున్నవి. ఒక పేరాదిపాటు యూనిఫారములు ఉతుకుటకు, యీ క్రింద వస్తువులు అరు నెలలపాటు (ఉల్లిపాయలు, అలుగడ్డలైతే మూడు నెలల కొరకే) నిజాంబాద్ స్టేషన్ వద్దగ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ డైనింగ్ కారు కొరకు 1-10-1962 నుండి సప్లయి చేసేందుకు ఈ టెండర్లు ఉద్దేశించబడినవి:

| వివరణ | కంట్రాక్టు విలువ అంచనా |
|---|---|
| 1. ముడి పరకాలాలు (నియ్యం, పప్పులు వగైరా) | రు. 85,000 |
| 2. మాంసాహార వస్తువులు (గుడ్లు, చేపలు, కోళ్ళు, మాంసం) | రు. 12,000 |
| 3. పరకాలలో దొరకే పరకాలాలు | రు. 2,500 |
| 4. బ్రెడ్ | రు. 8,000 |
| 5. కైలుకొన్గు | రు. 8,000 |
| 6. కర్రిలేని చెన్న (నేయికొరకు వాడేందుకు ఉప్పుకలుపని తెల్లని చెన్న) | రు. 5,000 |
| 7. శుక్రవారచలిపిన వేరుసెనగ మూటె | రు. 2,500 |
| 8. ఉల్లిపాయలు, అలుగడ్డలు | రు. 2,000 |

టెండరు ఫారాలు పోస్టుద్వారా తెప్పించుకొనేవారు పూర్తి పేరు చిరునామాలిస్తూ ఏయే వస్తువుల సప్లయి విషయమై టెండరు ఫారాలు కావాలో స్పష్టంగా తెలుపాలి. సమూహాలతోపాటు సీలువేసిన కవరులో టెండర్లు అందజేయాలి. 1962 సెప్టెంబరు 14వ తేదీ మధ్యాహ్నం 3 వరకు టెండర్లు స్వీకరించబడుతాయి, అదే రోజు 3.15 లకు టెండర్లు విప్పుతారు. టెండర్ ఫారాలు కార్యాలయం పనిచేసే రోజుల్లో ఎప్పుడైనా 12-9-1962 వరకు మధ్యాహ్నం 3 గంటల వరకు ఇవ్వబడుతాయి. ధరావతు మొత్తాన్ని నిజాంబాద్ డివిజనల్ సేల్ మేనేజర్ 12-9-1962 మధ్యాహ్నం 3 వరకూ స్వీకరిస్తారు.

Edited printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda publication Ltd Golkonda Printing press (A. P.)


రేపే బ్రహ్మాండమైన విడుదల

శ్రీ గణేష్ చవితి పండుగను గుర్తించుకోండి.

హోమీ వాడియా వారు సమర్పించు:

# శ్రీ గణేశ్

వాడియా ఫ్రదర్స్ ప్రొడక్షన్

(నృత్యములు గేబాకలర్‌లో)




తారలు:- మహిపాల్, మాస్టర్ వసంతుడు పాపాలా, ఇందిర, కృష్ణకుమారి, రమేష్ దేశాయి.

బసంత్ హైదరాబాద్ — ప్యారడైజ్ నిజాంబాద్

ఆటలు: 3.30, 6.30, 9.30. —చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

రేపు సా॥ 3-30 నుండి విడుదల

ఎన్నటికీ మరువరాని మహత్తర సంగీతమయ చిత్రం

అమరశిల్పి: సైగల్

మధురభాషిణి: ఖుర్షీద్

రంజిత్స్:

# తాన్‌సేన్ (కొత్తప్రింటు)

గొప్ప సంగీత నిపుణులైన ఫేమస్ ప్రకాశ్ సంగీతం

అశోక్ హైదరాబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 3.30, 6.30, 9.30.

కార్డులోటు మాత్రమే నడుచును తప్పకచూడండి.

రేపే

గొప్ప విడుదల

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్

# ప్రయివేట్ సెక్రటరీ

జీయా టాకీస్

మల్లేపల్లి

ఆటలు: 3.30, 6.30, 9.30.